

జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159

KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 05 సంచిక : 364 పేజీలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం - 11 - జున్- 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


## కలిసికట్టుగా యోగా డేను

# విజయవంతం చేద్దాం


- విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవంనాడు ప్రపంచ రికార్డు లక్ష్యం
- 5 లక్షల మందితో యోగా కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరు
- ఏర్పాట్లపై మంత్రి నారా లోకేశ్ ఉన్నతస్థాయి సమీక్ష, అధికారులకు దిశానిర్దేశం
- ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు 26 కి.మీ. మేర యోగా ప్రదర్శన
- పౌరుల సౌకర్యార్థం భారీగా రవాణా, భద్రతా ఏర్పాట్లు పూర్తి
- రాజకీయాలకు అతీతంగా అందరూ పాల్గొనాలని లోకేశ్ పిలుపు


వివరాలు 2లో..

అమరావతి : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖపట్నంలో నిర్వహించ తలపెట్టిన 'యోగాంధ్ర' కార్యక్రమం ద్వారా ఒక చారిత్రాత్మక ప్రపంచ రికార్డు నెలకొల్పేందుకు ఏపీ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ నెల 21న జరగనున్న ఈ భారీ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరుకానుండటంతో, ఏర్పాట్లపై రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ అపూర్వ ఘట్టం కోసం యావత్ ప్రపంచం విశాఖ వైపు చూస్తోందని, అధికారులు పూర్తి పట్టుదల, నిబద్ధతతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఆంధ్రా యూనివర్సిటీలోని సాగరిక కన్వెన్షన్ హాలులో జరిగిన ఈ సమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "ఒకే ప్రాంతంలో 5 లక్షల మందితో నిర్వహించే ఈ ఈవెంట్

## రాష్ట్రవ్యాప్తంగా 'సాక్షి' కార్యాలయాలపై

# దాడులు అప్రజాస్వామికం



అమరావతి : రాష్ట్రవ్యాప్తంగా సాక్షి మీడియా కార్యాలయాలపై వ్యవస్థీకృత దాడులు జరుగుతున్నాయని, ఇది అప్రజాస్వామికం అని వైసీపీ అధినేత జగన్ మండిపడ్డారు. ఇవి ప్రజాస్వామ్యంపై ఉద్దేశపూర్వకంగా, పథకం ప్రకారం జరుగుతున్న దాడులని ఆయన అభివర్ణించారు. సాక్షి టీవీ యాంకర్, సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్ ను జగన్ ఖండించారు. సోమవారం నాడు కొమ్మినేని శ్రీనివాసరావును పోలీసులు అరెస్ట్ చేయగా, మంగళవారం గుంటూరులోని కోర్టు ఆయనకు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. సాక్షి చానల్లో కొమ్మినేని వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఓ కార్యక్రమంలో అమరావతి ప్రాంత మహిళలపై కించపరిచేలా మాట్లాడారన్నది ఆయనపై ఉన్న ఆరోపణ. మిగతా..2లో

- కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్‌పై మాజీ సీఎం జగన్ ఆగ్రహం
- మహిళల గౌరవం పేరుతో టీడీపీ రాజకీయ కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని ఆరోపణ
- చంద్రబాబు, బాలకృష్ణ గత వ్యాఖ్యలను గుర్తుచేసిన జగన్
- హామీల వైఫల్యం నుంచి దృష్టి మరల్చేందుకే చంద్రబాబు యత్నం అంటూ విమర్శలు

## ఉగ్రవాదం ప్రపంచ సమస్యే... ద్వైపాక్షికం కాదు

ఉగ్రవాదం ప్రపంచ సమస్య...

రెండు దేశాల మధ్యది కాదన్న జైశంకర్

అనేక ఉగ్రదాడుల మూలాలు పాకిస్థాన్‌తో ముడిపడి ఉన్నాయన్న కేంద్ర మంత్రి

ఐరోపా పర్యటనలో భారత సంతతి ప్రజలతో విదేశాంగ మంత్రి జైశంకర్ సమావేశం

కొన్ని దేశాలు ఉగ్రవాదాన్ని అధికారిక విధానంగా మార్చుకున్నాయన్న జైశంకర్ మిగతా..2లో



## బోనాల ఉత్సవాలు.. రూ. 20 కోట్ల కేటాయింపు..

గతంలో జరిగిన దానికంటే ఈసారి ఇంకా మంచిగా బోనాల ఉత్సవాలు జరపాలని అనుకుంటున్నామని మంత్రి కొండా సురేఖ చెప్పారు.


సరస్వతి పుష్కరాలు కూడా అద్భుతంగా నిర్వహించామని..

పక్క రాష్ట్రాల భక్తులు కూడా ఎంతో అభినందించారని మంత్రి అన్నారు.

అమరావతి : నగరంలో ప్రసిద్ధి చెందిన పండుగ బోనాల ఉత్సవాలు అని .. త్వరలో ప్రారంభం కానున్న బోనాల ఉత్సవాలపై మంగళవారం అన్ని విభాగాల అధికారులతో సమావేశం ఏర్పాటు చేశామని మంత్రి కొండా సురేఖ తెలిపారు. పండుగ కోసం ప్రభుత్వాన్ని రూ. 30 కోట్లు అడిగామని.. రూ. 20 కోట్లు కేటాయించిందని మంత్రి తెలిపారు. ఎటువంటి ఇబ్బంది లేకుండా గత ఏడాది బోనాల పండుగ జరుపుకున్నామని, ఒకటి రెండు చోట్ల ఇబ్బందులు తలెత్తాయని.. ఈ సారి ఎలాంటి సమస్యలు నిర్వహించాలని మిగతా..2లో



## చెల్లినే వదలలేదు.. మహిళలకు ఏం గౌరవం ఇస్తారు: షర్మిల



- వైసీపీ నేత సజ్జలపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
- మూరు?డిలా మాట్లాడుతున్నారని.. మహిళలను పిశాచులతో పోల్చుతారా అంటూ మండిపడ్డారు.
- తాజాగా వైసీపీ నేత చేసిన కామెంట్స్‌పై ఏపీపీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి స్పందిస్తూ..

అమరావతి, జూన్ 10: ఏపీ మహిళలను ఉద్దేశించి వైసీపీ నేత సజ్జల రామకృష్ణా రెడ్డి చేసిన వ్యాఖ్యలు పెను దుమారాన్ని రేపుతున్నాయి. సజ్జల వ్యాఖ్యలను ప్రతీ ఒక్కరూ ఖండిస్తున్నారు. తాజాగా వైసీపీ నేత చేసిన కామెంట్స్‌పై

## ఇంటర్ విద్యార్థిని హత్య కేసు

# జాతీయ మహిళా కమిషన్,

## సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

- సంచలనం రేపిన ఇంటర్ విద్యార్థిని హత్యపై స్పందించిన జాతీయ మహిళా కమిషన్, సీఎం చంద్రబాబు
- నిందితుడిని ?అరెస్టు చేసిన అనంతపురం పోలీసులు
- మహిళలపై నేరాల విషయంలో పోలీసు శాఖ కఠినంగా వ్యవహరించాలని సీఎం చంద్రబాబు సూచించారు.
- లైంగిక దాడికి ఎవరు పాల్పడినా గట్టి సందేశం ఇచ్చేలా పోలీస్ శాఖ దృర్యాప్తు, చర్యలు ఉండాలని సీఎం



అమరావతి : రాష్ట్రంలో సంచలనం రేపిన ఇంటర్ విద్యార్థిని హత్యపై జాతీయ మహిళా కమిషన్, సీఎం చంద్రబాబు స్పందించారు. ఈ హత్య కేసును సుమోటోగా తీసుకున్న మహిళా కమిషన్ నివేదిక పంపాలని డీజీపీకి లేఖ రాసింది. అలానే ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని తెలిపింది. మిగతా..2లో

## వేల మంది ముష్కరులకు పాక్ శిక్షణ ఎక్కడున్నా వారిని వదిలిపెట్టబోం




పాక్?కు విదేశాంగ మంత్రి స్ట్రాంగ్ వార్నింగ్


పాక్ ఉగ్రవాదాన్ని ఆయుధంగా వాడడంలో ఆరితేరిన దేశమని ఎద్దేవా

అమరావతి : పాకిస్థాన్?పై భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ మండిపడ్డారు. భవిష్యత్తులో ఉగ్రవాదులు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడితే గట్టిగా బదులిస్తామని హెచ్చరించారు. టెర్రరిస్టులు ఎక్కడ ఉన్నా తిరిగి దాడి చేయడానికి వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఈయూతో ఉన్నత స్థాయి వాణిజ్య చర్చల కోసం బ్రస్సెల్స్?కు వెళ్లిన జైశంకర్, అక్కడ ఓ వార్తాపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు.

'టెర్రరిజాన్ని ఆయుధంగా వాడడంలో ఆరితేరిన దేశం పాక్'

"ఉగ్రవాదులు పాకిస్థాన్?లో ఉంటే అక్కడికే వెళ్లి దాడుల చేస్తాం. పాక్ ఉగ్రవాదాన్ని ఆయుధంగా వాడడంలో ఆరితేరిన దేశం. పాక్?తో యుద్ధంలో జరిగిన విమానాల నష్టంపై సరైన సమయంలో తగిన అధికారులు వెల్లడిస్తారు. భారత వైమానిక దాడులు పాక్ సైనిక మౌలిక సదుపాయాలను

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అరెస్ట్



- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టయ్యారు.
- ఆమెను చంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు.
- కవిత ధర్నాతో స్థానికంగా ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది.

### కేసీఆర్ విచారణలో కీలక మార్పులు!

# కాళేశ్వరం కమిషన్ విచారణ క్లైమాక్స్

- కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నోటీసుల ప్రకారం 11వ తేదీన కమిషన్‌కు కేసీఆర్ హాజరుకానున్నారు.
- కేసీఆర్‌పై కాళేశ్వరం కమిషన్ ప్రశ్నల వర్షం కురిపించే అవకాశం ఉంది.


వివరాలు 2లో..

## అంగరంగ వైభవంగా ఆషాడ మాస బోనాలు.. అధికారులను ఆదేశించిన మంత్రులు




హైదరాబాద్ : ఈనెల 26 నుండి జూలై 24వ తేదీ వరకు నిర్వహించే ఆషాడ మాస బోనాలను అంగ రంగ వైభవంగా నిర్వహించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ లు అధికారులను ఆదేశించారు. ఎంసీహెచ్ఆర్డీ తుంగభద్ర బ్లాక్ లో మంగళవారం ఆషాడ బోనాల ఉత్సవాల ఏర్పాట్లపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వారు పాల్గొన్నారు . ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ఆషాడ బోనాల ఉత్సవాల నిర్వహణ కొరకు రాష్ట్ర ప్రభుత్వం రూ 20 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. ఉత్సవాలు ఈనెల 26 న ప్రారంభమై జూలై 24 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల 26న గోల్కొండ శ్రీ జగదాంబ మహంకాళి ఆలయంలో ఉత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. మిగతా..2లో

## ఎర్రవల్లిలో కొనసాగుతున్న కేసీఆర్ హరీష్ రావు భేటీ..



- జూన్ 11న కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ ముందు హాజరుకానున్న నేపథ్యంలో..
- ఆర్థిక అక్రమాల ఆరోపణలపై జస్టిస్ పినాకి చంద్ర ఘోస్ కమిషన్ విచారణ కొనసాగుతోంది.

హైదరాబాద్ : ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ మాజీ మంత్రి హరీష్ రావు ల సమావేశం కొనసాగుతోంది.

## ఎర్రవల్లిలో కొనసాగుతున్న కేసీఆర్ హరీష్ రావు భేటీ..

మొదటి పేజి తరువాయి

జూన్ 11న కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ ముందు హాజరుకానున్న నేపథ్యంలో.. వీరి సమావేశం రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంది. అయితే ఈ భేటీలో మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి కూడా హాజరవడం మరింత పొలిటికల్ హీట్ పుట్టిస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు లో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో నిర్మాణ లోపాలు, ఆర్థిక అక్రమాల ఆరోపణలపై జస్టిస్ పినాకి చంద్ర ఘోస్ కమిషన్ విచారణ కొనసాగుతోంది. ఈ కమిషన్ కేసీఆర్, హరీష్ రావు, ఈటల రాజేందర్‌లకు నోటీసులు జారీ చేసింది.

ఆహార భద్రత ఏది..? ఐస్ క్రీమ్‌లో ఈగ.. అధికారుల నిర్లక్ష్యం..!

ఈటల జూన్ 6న, హరీష్ రావు జూన్ 9న కమిషన్ ముందు హాజరయ్యారు. నిన్న తన విచారణ అనంతరం హరీష్ రావు 5 గంటలు కేసీఆర్ తో సమావేశమై, కమిషన్ ప్రశ్నలు, సమాధానాల గురించి చర్చించారు. నేడు మరోసారి కేసీఆర్, హరీష్ రావు సమావేశం అయ్యి.. తన విచారణ అంశాలు, ఎలాంటి సమాధానాలు ఇవ్వాలి అనే విషయాలు, రాజకీయ, చట్టపరమైన ప్లాన్‌లపై చర్చించినట్లు తెలుస్తోంది. విజిలెన్స్, నివేదికలు ఎత్తిచూపిన ప్రాజెక్టు లోపాలపై కూడా మాట్లాడినట్టు తెలుస్తోంది. కమిషన్ విచారణ, నాయకుల రాజకీయ వ్యూహం రాష్ట్రంలో కీలకంగా మారింది.

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అరెస్ట్

హైదరాబాద్, జూన్ 10: తెలంగాణ జాగృతి నేత, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టయ్యారు. పెంచిన బస్ పాస్ ధరలను వెంటనే తగ్గించాలంటూ తెలంగాణ జాగృతి కార్యకర్తలతో కలిసి ఇవాళ(మంగళవారం) బస్ భవన్‌ను ముట్టడించేందుకు కవిత ప్రయత్నించారు. ఆ క్రమంలో ఆమె ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆమె రోడ్డుపై బైఠాయించడంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. ఈ మేరకు కవిత, పోలీసుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. కవిత ధర్నాతో స్థానికంగా ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. దీంతో కల్వకుంట్ల కవితను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఆమెను చంద్రయాణ గుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తెలంగాణ ప్రజలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడ్డగోలుగా దోచుకుంటోందని.. విద్యార్థులు, ప్రజలపై తీవ్ర భారం పడుతోందని ఈ సందర్భంగా కవిత ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు చంద్రయాణ గుట్ట పోలీస్ స్టేషన్‌కు కవితను తరలించారు. దాంతో జాగృతి కార్యకర్తలు సైతం భారీగా పోలీస్ స్టేషన్‌కు చేరుకుని పోలీసులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అన్ని రకాల బస్ పాస్ ఛార్జీలను టీజీఎస్ఆర్టీసీ పెంచింది. ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్‌తోపాటు మెట్రో డీలక్స్ ఛార్జీలనూ పెంచేసింది. దాదాపు 20 శాతం మేర ఛార్జీలను పెంచడంతో హైదరాబాద్ నగర వాసులపై అధిక భారం పడనుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. అయితే ఈ బస్ పాస్ ఛార్జీల పెంపుపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇప్పటికే స్పందించారు. బస్ పాస్ ఛార్జీలు పెంచి చాలా కాలమైందని.. ఈ నేపథ్యంలో వాటిని పెంచాల్సి వచ్చిందంటూ వివరణ ఇచ్చారు. బస్ ఛార్జీల పెంపు నేపథ్యంలో ప్రజలపై ఆర్థిక భారం పడుతుందంటూ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని బస్ భవన్‌ను ముట్టడించేందుకు యత్నించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టయ్యారు

## బోనాల ఉత్సవాలు.. రూ. 20 కోట్ల కేటాయింపు..

చేస్తున్నామని మంత్రి తెలిపారు. వీఐపీ మూమెంట్‌లో తొక్కిసలాటలు జరుగుతున్నాయని, అవి జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.

ఘనంగా బోనాల ఉత్సవాలు..

జోగినీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని.. గతంలో జరిగిన దానికంటే ఇంకా మంచిగా బోనాల ఉత్సవాలు జరపాలని అనుకుంటున్నామని మంత్రి కొండా సురేఖ చెప్పారు. సరస్వతి పుష్కరాలు కూడా అద్భుతంగా నిర్వహించామని.. పక్క రాష్ట్రాల భక్తులు కూడా ఎంతో అభినందించారని అన్నారు. అధికారులు సమన్వయంతో ఉండి డ్యూటీ చేయాలని.. సంయమనం పాటించాలని కోరుతున్నామన్నారు. భక్తులతో దురుసుగా ప్రవర్తించకుండా మర్యాద పూర్వకంగా వ్యవహరిస్తూ దర్శనం చేయించాలన్నారు. గత ఏడాది బోనాల సమయంలో పొన్నం ప్రభాకర్ వీడియో వైరల్ అయిందని.. ఈసారి ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎవరి డ్యూటీ వారు సక్రమంగా చేయాలని మంత్రి కొండా సురేఖ అధికారులకు సూచించారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..

2024 యాక్షన్ ప్లాన్‌ను సరిచేసుకుని 2025లో ప్లాన్ రెడీ చేసుకోవాలని అధికారులకు సూచించారు. గత ఏడాది జరిగిన పొరపాట్లు ఈసారి జరగకుండా చూసుకోవాలన్నారు. గోల్కొండ జగదాంభిక అమ్మవారి తొలి బోనంతో బోనాల ఉత్సవాలు ప్రారంభం అవుతాయన్నారు. గోల్కొండ జాతర, బల్కంపేట ఎల్లమ్మ తల్లి వార్షిక కల్యాణోత్సవం, లష్కర్, లాల్ దర్వాజ బోనాలు, అమ్మవారి అంబారి ఊరేగింపు, రంగం కార్యక్రమాలు అన్ని సక్రమంగా జరిగేలా యాక్షన్ ప్లాన్ రెడీ చేస్తున్నామని మంత్రి చెప్పారు. ఈసారి బోనాలకు ప్రభుత్వం రూ. 20 కోట్లు విడుదల చేసిందన్నారు. నూతన దేవాలయాలు యాడ్ అయ్యాయి కాబట్టి ఇంకో 10 శాతం ఫండ్స్ రిలీజ్ చేయాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎండోమెంట్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ చెక్కులు డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలన్నారు. డ్యూటీ లా కాకుండా ప్రతి ఒక్కరు అమ్మవారి ఆజ్ఞతో సేవ చేస్తున్నామని అనుకోవాలన్నారు. అన్ని డిపార్టుమెంట్‌లు ఎక్కడ ఇష్యూ లేకుండా చూసుకోవాలని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమం జరగాలని కోరుకుంటున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు.

## చెల్లినే వదలలేదు.. మహిళలకు ఏం గౌరవం ఇస్తారు

ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి స్పందిస్తూ.. మహిళల మీద సజ్జల రామకృష్ణా రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. మూరు?డిలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మహిళలను పిశాచులతో పోల్చుతారా.. మహిళలను రాక్షసులు అంటారా అంటూ ఫైర్ అయ్యారు. సంకర జాతి అని మహిళలను అవమానిస్తారా అని అన్నారు. చేసిన తప్పుకి క్షమాపణ చెప్పడానికి ఎందుకు నామోషీ అని ప్రశ్నించారు. వైసీపీ చేసిన తప్పును మళ్ళీ మళ్ళీ చేస్తోందన్నారు. ఇదే సజ్జల కొడుకు సోషల్ మీడియాను అడ్డుపెట్టుకొని తనను కూడా వదిలి పెట్టలేదన్నారు. సైతాన్ సైన్యంతో తన మీద తప్పుడు ప్రచారం చేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ బిడ్డ అని, ఒక మహిళా అని చూడకుండా కించపరిచారన్నారు. జగన్ నా అక్క చెల్లెళ్ళు అంటారని.. కానీ జగన్ సొంత చెల్లికే మర్యాద లేదని.. ఇక రాష్ట్రంలో వీళ్ళు మహిళలకు ఏం గౌరవం ఇస్తారు అంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ మహాసముద్రమన్నారు. సముద్రంలో మంచితో పాటు చెత్త కూడా ఉంటుందని తెలిపారు. అప్పుడప్పుడు చెత్త పైకి వస్తుందన్నారు. పార్టీ అభివృద్ధి చెందుతుంటే లాగే వాళ్ళు కూడా ఉన్నారన్నారు. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. పార్టీకి క్రమశిక్షణ కమిటీ ఉందని.. అటువంటి వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. పార్టీపై దుష్ప్రచారం చేస్తే ఊరుకునేది లేదని వైఎస్ షర్మిలా రెడ్డి హెచ్చరించారు

## వేల మంది ముష్కరులకు పాక్ శిక్షణ
## – ఎక్కడున్నా వారిని వదిలిపెట్టబోం

తీవ్రంగా దెబ్బతీశాయి. రఫెల్ ఎంత ప్రభావవంతంగా ఉందో తెలియాలంటే పాకిస్థాన్?లో నాశనమైన వైమానిక స్థావరాలే రుజువు. మే 10వ తేదీ ఉదయం మేము ఈ ఎనిమిది పాకిస్థాన్ వైమానిక స్థావరాలపై దాడి చేశాం. నా మాట నమ్మకపోతే పాక్ వైమానిక స్థావరాల ధ్వంసమైన ఫొటోలు గూగుల్?లో అందుబాటులో ఉన్నాయి. అందులో మీరు ఆ రన్ వేలు, హ్యాంగర్లను చూడొచ్చు."

జైశంకర్, భారత విదేశాంగ మంత్రి

ఉగ్రవాదులకు జైశంకర్ స్ట్రాంగ్ వార్నింగ్

పాకిస్థాన్ సరిహద్దు వెంబడి ఉగ్రవాదులకు శిక్షణ ఇవ్వడం, మోహరించడం కొనసాగిస్తోందని జైశంకర్ మండిపడ్డారు. వేలాది ఉగ్రవాదులకు బహిరంగంగా శిక్షణ ఇస్తోందని ఆరోపించారు. ముష్కరులకు ట్రైనింగ్ ఇచ్చి పొరుగు దేశాలపై ఉసిగొల్పుతోందని విమర్శించారు. ఉగ్రవాదులు పహల్గాం ఉగ్రదాడి లాంటి అనాగరిక చర్యలను కొనసాగిస్తే తప్పకుండా ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించారు. ఆ ప్రతీకారం ఉగ్రవాద సంస్థలు, ఉగ్రవాద నాయకత్వంపై ఉంటుందని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

### ఉగ్రవాదుల దాడిలో 26 మంది మృతి

ఈ ఏడాది ఏప్రిల్ లో పహల్గాంలో అమాయక పర్యటకులపై ముష్కరులు కాల్పులు జరపడంతో 26 మంది మరణించారు. ఈ ఉగ్రదాడికి పాకిస్థాన్ మద్దతు ఇచ్చిందని భారత్ ఆరోపించింది. ఈ ఆరోపణలను పాక్ తోసిపుచ్చింది. దీంతో ఇరుదేశాల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది. ఈ క్రమంలో పాక్, పీఓకే లోని ఉగ్రస్థావరాలపై భారత్ మే 7న వైమానిక దాడులకు పాల్పడింది. ఈ ఘటనలో వందలాది ముష్కరులు చనిపోయారు. ఆ తర్వాత ఇరుదేశాలు పరస్పర దాడులు చేసుకున్నాయి. ఈ యుద్ధంలో రెండు దేశాలు తామే విజయం సాధించామని చెప్పుకున్నాయి. అనేక భారత యుద్ధ విమానాలను కూల్చేసినట్లు పాక్ ప్రగల్భాలు పలికింది. ఆ వాదనను భారత్ తిరస్కరించింది. ఆ తర్వాత భారత సీనియర్ అధికారి విమాన నష్టాలను అంగీకరించారు. అయితే కచ్చితమైన నష్టాన్ని వెల్లడించలేదు. కాగా, భారత్– పాక్ మధ్య మే 10న కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది.

## కేసీఆర్ విచారణలో కీలక మార్పులు!
## కాళేశ్వరం కమిషన్ విచారణ క్లైమాక్స్

హైదరాబాద్ :కాళేశ్వరం కమిషన్ విచారణ తుది దశకు చేరుకుంది. మొత్తం వ్యవహారంలో చివరగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ చేయనున్న విషయం తెలిసిందే. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నోటీసుల ప్రకారం 11వ తేదీన (రేపు) కమిషన్‌కు కేసీఆర్ హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలోనే కేసీఆర్ విచారణలో మాత్రం కీలక మార్పులు చోటు చేసుకున్నట్లు సమాచారం. ఓపెన్ కోర్టు కాకుండా ఇన్ కెమెరా ముందు విచారణకు కేసీఆర్ హాజరు కానున్నట్లు తెలుస్తోంది. మాజీ ముఖ్యమంత్రి హోదాలో విచారణకు హాజరయ్యేలా కమిషన్ అవకాశం కల్పించినట్లు తెలిసింది. రేపు కమిషన్ ముందుకు ఉదయం 11 : 15 గం.లకు విచారణకు కేసీఆర్ హాజరుకానున్నారు.

### అంగరంగ వైభవంగా ఆషాడ మాస బోనాలు.. అధికారులను ఆదేశించిన మంత్రులు

ఇక కేసీఆర్‌పై కాళేశ్వరం కమిషన్ ప్రశ్నల వర్షం కురిపించే అవకాశం ఉంది. సమాధానాలపై కేసీఆర్ సుదీర్ఘ కసరత్తు సైతం చేసినట్లు సమాచారం. కమిషన్ ప్రశ్నలకు కేసీఆర్ ఏం సమాధానం ఇస్తారని తెలుగు రాష్ట్రాల ప్రజలు, రాజకీయ నాయకులు తీవ్ర ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు. కాగా, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలు జరిగాయని ఇప్పటి వరకు 17 మందిని కమిషన్ విచారణ చేసింది. ఇటీవల మాజీ మంత్రులు ఈటల రాజేందర్, హరీశ్‌రావు విచారణ హాజరైన విషయం తెలిసిందే.

# కలిసికట్టుగా యోగా డేను విజయవంతం చేద్దాం

మొదటి పేజి తరువాయి

ప్రపంచంలోనే అతిపెద్దదిగా చరిత్ర సృష్టించబోతోంది. ప్రధాని మోదీ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం మనందరి బాధ్యత. ఇది రాష్ట్ర ప్రజలందరి కార్యక్రమం, కాబట్టి రాజకీయాలకు అతీతంగా అన్ని రాజకీయ పక్షాలు భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. యోగా వల్ల ప్రజల మానసిక, శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని ప్రధాని మోదీ చెబుతున్న విషయాన్ని ప్రసార మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.

### పకడ్బందీ ఏర్పాట్లు... ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు

ఈ నెల 21న ఉదయం ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు 26 కిలోమీటర్ల పొడవున 247 కంపార్ట్‌మెంట్లలో ఈ యోగా కార్యక్రమం జరగనుంది. ఉదయం 6:30 గంటలకు ఆర్కే బీచ్‌లోని కాళీమాత ఆలయం వద్ద ఉన్న ప్రధాన ప్రాంగణానికి ప్రధాని చేరుకుంటారని, అంతకు గంట ముందే ప్రజలంతా నిర్దేశిత కంపార్ట్‌మెంట్లకు చేరుకునేలా రవాణా సౌకర్యం కల్పించాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. "ప్రజలను వాహనాలనుంచి 600 మీటర్లకు మించి నడిపించవద్దు. వారిని ఇళ్ల నుంచి ప్రాంగణానికి చేర్చడం దగ్గర నుంచి, తిరిగి సురక్షితంగా ఇళ్లకు చేరే వరకు అధికారులదే బాధ్యత. జూన్ 19, 20, 21 తేదీలు చాలా కీలకం. అధికారులంతా ప్రణాళికాబద్ధంగా, సమష్టిగా పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి" అని లోకేశ్ స్పష్టం చేశారు. సమావేశానికి ముందు ఏయూ గ్రౌండ్స్‌లో నిర్వహిస్తున్న యోగా శిక్షణను మంత్రి పరిశీలించారు.

### అధికారుల సన్నద్ధతపై కృష్ణబాబు వివరణ

రాష్ట్రస్థాయి నోడల్ ఆఫీసర్‌గా నియమితులైన ఎంటీ కృష్ణబాబు మాట్లాడుతూ, 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లు పక్కాగా జరుగుతున్నాయని తెలిపారు. "ప్రతి కంపార్ట్‌మెంట్‌కు ఒక గెజిటెడ్ అధికారిని బాధ్యుడిగా నియమించాం. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిని క్యూఆర్ కోడ్ ద్వారా నిర్దేశిత కంపార్ట్‌మెంట్లలోకి అనుమతిస్తాం. సుదూర ప్రాంతాల నుంచి వచ్చేవారిని రాత్రి 2 గంటల నుంచే అనుమతిస్తాం" అని ఆయన వివరించారు. వాహనాల క్రమబద్ధీకరణకు కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, 1200 కెమెరాలను అమర్చినట్లు తెలిపారు. ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు 30 ప్రధాన లోకేషన్లతో పాటు, మరో 18 అదనపు లోకేషన్లలో ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. కార్యక్రమ నిర్వహణ కోసం 2 వేల మంది యోగా ఇన్‌స్ట్రక్టర్లకు బాధ్యతలు అప్పగించామని, వారిని ముందురోజు రాత్రే ఏయూ గ్రౌండ్స్‌కు రప్పిస్తామని కృష్ణబాబు తెలిపారు. ముందుజాగ్రత్త చర్యగా 116 అంబులెన్స్‌లను, 1400 బయో టాయిలెట్లను అందుబాటులో ఉంచుతామన్నారు. హాజరయ్యేవారందరికీ మ్యాట్లు, టీషర్టులు ఆయా కంపార్ట్‌మెంట్ల వద్దే అందిస్తామని పేర్కొన్నారు. విశాఖతో పాటు పరిసర జిల్లాల నుంచి ప్రజల కోసం 3,500 ఆర్టీసీ బస్సులు, 8 వేల ప్రైవేటు, స్కూలు బస్సులను సిద్ధం చేశామని, సచివాలయ ఉద్యోగులకు ప్రజల సురక్షిత రవాణా బాధ్యతలు అప్పగించామని ఆయన వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి, రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, గుమ్మడి సంధ్యారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. హరేంద్రప్రసాద్, ఇతర రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థిని హత్య కేసు - జాతీయ మహిళా కమిషన్, సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

మొదటి పేజి తరువాయి

ఇంక ఈ కేసులో నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన అనంతపురం పోలీసులు నిందితుడు నరేష్?ను అరెస్టు చేశారు. ఇంటర్ విద్యార్థిని హత్య కేసు – జాతీయ మహిళా కమిషన్, సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు నెల రోజులుగా వీరి మధ్య ప్రేమ: ఇందుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ జగదీష్ వెల్లడించారు. నరేష్?కు యువతితో 3 నెలల క్రితం పరిచయమైందని నెల రోజులుగా వీరి మధ్య ప్రేమ వ్యవహారం నడుస్తోందని తెలిపారు. అయితే ఆ యువతి నరేష్?ను పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేసిందని ఎస్పీ తెలిపారు. అయితే అప్పటికే పెళ్లైన నరేష్ రెండవ పెళ్లి చేసుకోవడం ఇష్టం లేక యువతిని తీసుకెళ్లి దారుణంగా హతమార్చినట్లు వివరించారు. ఈ కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వన్?టౌన్ సీఐ రాజేంద్రనాథ్ యాదవ్?ను సస్పెండ్ చేస్తున్నట్లు వెల్లడించారు. ఇలాంటి ఘటనలను ప్రభుత్వం సీరియస్?గా తీసుకుందని, నిందితులను కేవలం అరెస్టు చేసి చట్టప్రకారం



శిక్షించడమే కాకుండా ఆ కుటుంబానికి సంబంధించిన ఆస్తులు అటాచ్ చేయడం అలాగే వారికి సంక్షేమ పథకాలు కూడా ఆపుతున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ 2 ఘటనలు బాధాకరం: అనంతపురం పట్టణంలో ఇంటర్ విద్యార్థిని హత్య, శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలం ఏడుగురాళ్లపల్లిలో బాలికపై అత్యాచారం ఘటనపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. 2 ఘటనలపై డీజీపీ సహా ఉన్నతాధికారులు సీఎంకి దర్యాప్తు అంశాలను వివరించారు. అనంతపురం ఘటనలో ఓ యువతి తెలిసిన వ్యక్తి చేతిలో హత్యకు గురికాగా ఏడుగురాళ్లపల్లిలో బాలికపై కొద్దిమంది చాలా కాలంగా అత్యాచారానికి పాల్పడటం దారుణమని అన్నారు. ఈ 2 ఘటనలపై సీఎం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కేసు పూర్వాపరాలు పూర్తిగా తెలుసుకున్న ముఖ్యమంత్రి ఈ కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు పడాలని ఆదేశించారు. పోలీసులకు పూర్తి స్వేచ్ఛ: మహిళలపై నేరాల విషయంలో పోలీసు శాఖ కఠినంగా వ్యవహరించాలని సీఎం చంద్రబాబు సూచించారు. నేరం చేయాలనే ఆలోచన ఉన్నవారు పోలీసులు తీసుకునే చర్యల గురించి భయపడే పరిస్థితి రావాలన్నారు. ఆడబిడ్డలపై క్షణికావేశంలోనో, గంజాయి మత్తులోనో, వ్యవస్థీకృతంగానో నేరాలకు పాల్పడే వారికి శిక్ష తప్పదనే అభిప్రాయాన్ని కలిగించాల్సి ఉందని సీఎం అన్నారు. ఈ రెండు ఘటనలే కాకుండా మహిళలపై అఘాయిత్యాలకు, వారిపై హింసకు, లైంగిక దాడికి ఎవరు పాల్పడినా గట్టి సందేశం ఇచ్చేలా పోలీస్ శాఖ దర్యాప్తు, చర్యలు ఉండాలని సీఎం తెలిపారు. గత ప్రభుత్వంలో 5 ఏళ్లు నేరగాళ్లపై నియంత్రణ లేదని, గంజాయి, డ్రగ్స్, చట్టం అంటే భయం లేకపోవడం వల్ల నేరగాళ్లు అదుపులో లేకుండా పోయారని మండిపడ్డారు. ఈ విషయంలో పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నానని 100 శాతం మార్పు కనిపించాలని సీఎం చంద్రబాబు తెలిపారు.

# అంగరంగ వైభవంగా ఆషాడ మాస బోనాలు.. అధికారులను ఆదేశించిన మంత్రులు

మొదటి పేజి తరువాయి

కేసీఆర్ విచారణలో కీలక మార్పులు! రేపే కాళేశ్వరం కమిషన్ విచారణ క్లైమాక్స్

జూన్ 29న సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవస్థానంలో ఎదుర్కోలు, 13న రంగం( భవిష్యవాణి) నిర్వహించడం జరుగుతుందని, జూలై 1న బల్కంపేట శ్రీ ఎల్లమ్మ పోచమ్మ ఆలయంలో కళ్యాణం, పట్టు వస్త్రాల సమర్పణ కార్యక్రమం, జూలై 20న సింహ వాహిని మహంకాళి ఆలయం, మీరాళం మండి శ్రీ మహా కాళేశ్వర దేవాలయం, శాలిబండ శ్రీ అక్కన్న మాదన్న ఆలయం, చార్మినార్ భాగ్యలక్ష్మి దేవాలయం, కార్వాన్ శ్రీ దర్బార్ మైసమ్మ దేవస్థానం, కార్వాన్ సబ్జి మండి శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం, బల్కంపేట్ శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవాలయాలలో ఆషాడ బోనాలను లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

### మోయలేనంత భారమేమి కాదు.. బస్ పాస్ ధరల పెంపుపై మంత్రి పొన్నం క్లారిటీ

రాష్ట్ర ప్రభుత్వం 28 ప్రధాన దేవాలయాలకు పట్టు వస్త్రాలు సమర్పిస్తుందని అందులో దేవాలయాల్లో మంత్రులు పట్టు వస్త్రాలు సమర్పిస్తారని, మిగిలిన 19 దేవాలయాల్లో ఈవోలు, దేవాదాయ శాఖ అధికారులు ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పిస్తారని వివరించారు. ఏనుగు అంబారీ ఊరేగింపు జూలై 14న శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో,20 న శ్రీ నల్ల పోచమ్మ దేవస్థానం సబ్జీ మండి, జూలై 21న అక్కన్న మాదన్న దేవస్థానం అంబారీ ఏనుగు ఊరేగింపు ఉంటుందని తెలిపారు.

ఎర్రవల్లిలో కొనసాగుతున్న కేసీఆర్ హరీష్ రావు భేటీ.. ఆ నేత కూడా హాజరు!

బోనాల ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ప్రధాన దేవాలయాల వద్ద రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలని, దేవస్థాన పరిసరాలు పరిశుభ్రంగా, హైజెనిక్ గా ఉండేలా శానిటేషన్ పనులు చేపట్టాలని, దేవాలయాల చుట్టూ వీధి దీపాలు ఏర్పాటు చేయాలని జీహెచ్ఎంసి అధికారులను మంత్రులు ఆదేశించారు. భక్తులకు రక్షిత మంచినీరు అందించాలని, నీటి ప్యాకెట్లు పంపిణీ చేయాలని, ప్రధాన ఆలయాల వద్ద నేటి ట్యాంకర్ల ద్వారా నీటిని అందించేందుకు సిబ్బందిని 24 గంటలు అందుబాటులో ఉంచాలని హెచ్ ఎం డబ్ల్యూ, ఎస్ అండ్ ఎస్ బి అధికారులను ఆదేశించారు . బస్టాండ్లలో, రైల్వే స్టేషన్లలో, దేవాలయాల వద్ద భక్తులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఐసిడిఎస్ సహకారంతో అందించాలని సూచించారు.

ఆహార భద్రత ఏది..? ఐస్ క్రీమ్‌లో ఈగ.. అధికారుల నిర్లక్ష్యం..!

అగ్నిమాపక శాఖ అధికారులు ముందుగా దేవాలయాల్ని సందర్శించి తదుపరి ప్రణాళిక ప్రకారం సిబ్బందితోపాటు ఫైర్ ఇంజన్లను అందుబాటులో ఉంచాలన్నారు. ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో దేవాలయాలు ఇతర ప్రాంతాల్లో భారీ కేట్లతోపాటు , వాటర్ ప్రూఫ్ జనరేటర్లు, షామియానాలు అలాగే మ్యాట్స్ ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల సౌకర్యం కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులను కేటాయించటం జరుగుతుందని పేర్కొన్నారు. బోనాల ఉత్సవాల లలో 700 మంది కళాకారులచే సంస్కృతి కార్యక్రమాలు, ప్రదర్శనలు అద్భుతంగా చేపట్టనున్నట్లు మంత్రులు పేర్కొన్నారు. 40 దేవాలయాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు అలాగే అమ్మవారి ఊరేగింపులో కళా ప్రదర్శనలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఆషాడ బోనాలు ఢిల్లీ తో పాటు విజయవాడలో కూడా నిర్వహించనున్నట్లు అలాగే భ్రమరాంబ శ్రీశైలం దేవాలయాలను కూడా బోనాల ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పోలీస్ అధికారులు కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పరిశీలించాలని, సోషల్ మీడియాలో వచ్చే వార్తలను పై సత్వరమే స్పందించాలని పోలీస్ అధికారులను మంత్రులు ఆదేశించారు. దేవాలయాలకు ఇచ్చే చెక్కులు రెవెన్యూ ,ఎండోమెంట్ విభాగాల అధికారులు కోఆర్డినేట్ చేసుకొని పండుగలకు ముందే పూర్తి చేయాలన్నారు . ప్రజల భాగస్వామ్యంతో దేవాలయ నిర్వాహకులతో ఆషాడ బోనాల ఉత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు. అనంతరం దేవాలయాల కమిటీలతో మంత్రులు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ , డీజీపీ జితేందర్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, సీపీ సీవీ ఆనంద్, స్పెషల్ సెక్రటరీ వికాస్ రాజ్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్, పోలీస్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రవి గుప్తా, అడిషనల్ డీజీ ఎం ఎం భగవత్, జీహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, హెచ్ఎండీఏ కమిషనర్ అశోక్ రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రంగారెడ్డి కలెక్టర్ నారాయణ రెడ్డి, టీఎస్ఎస్ సంచాలకులు మామిడి హరికృష్ణ, సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ డి ఎస్ జగన్ వివిధ శాఖల ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా 'సాక్షి' కార్యాలయాలపై దాడులు అప్రజాస్వామికం

మొదటి పేజి తరువాయి

అయితే, కొమ్మినేని ఎప్పుడూ అనని మాటలను ముఖ్యమంత్రి చంద్రబాబు వక్రీకరించి, ఆయనపై తప్పుడు కేసు బనాయించి, అక్రమంగా అరెస్ట్ చేయించారని జగన్ ఆరోపించారు. "మహిళల గౌరవాన్ని కాపాడే నెపంతో, ముందస్తు ప్రణాళిక ప్రకారం టీడీపీ మూకలు పలు జిల్లాల్లోని సాక్షి యూనిట్ కార్యాలయాలను ధ్వంసం చేశాయి. ఇది మహిళల పట్ల ఆందోళనగా చిత్రీకరిస్తున్న రాజకీయ కక్ష సాధింపు చర్య తప్ప మరొకటి కాదు" అని జగన్ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. గతంలో చంద్రబాబు, ఆయన బావమరిది బాలకృష్ణ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను ఈ సందర్భంగా జగన్ ప్రస్తావిస్తూ, వారి నైతికతను ప్రశ్నించారు. "కోడలు అత్తగారిని కాకుండా భర్తనే ఇష్టపడుతుంది కదా అని మీరొకసారి అన్నారు. మీ బావమరిది అయితే అమ్మాయి కనిపిస్తే ముద్దయినా పెట్టాలి లేదా కడుపైనా చేయాలి అన్నారు. మహిళలను గౌరవించే విషయంలో ఇవి మీ ప్రమాణాలు!" అని జగన్ రాశారు. తిరిగి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మహిళలు, బాలికలకు భద్రత, న్యాయం కల్పించడంలో చంద్రబాబు పూర్తిగా విఫలమయ్యారని మాజీ సీఎం ఆరోపించారు. అనంతపురంలో



అదృశ్యమై, ఆ తర్వాత దారుణంగా హత్యకు గురైన ఇంటర్ విద్యార్థిని తన్మయి కేసులో అధికారులు సత్వర చర్యలు తీసుకోలేదని ఆయన ఉదహరించారు. అలాగే, శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలంలో 9వ తరగతి బాలికను 14 మంది ఆరు నెలలుగా బ్లాక్‌మెయిల్ చేసి అత్యాచారం చేసినా పోలీసులు ఆమె ఫిర్యాదుపై చర్యలు తీసుకోలేదని ఎత్తి చూపారు. "కేవలం ఏడాది టీడీపీ పాలనలో 188 మంది మహిళలు, బాలికలపై అత్యాచారాలు జరిగాయి, వారిలో 15 మంది హత్యకు గురయ్యారు. వేధింపులు, హింసకు సంబంధించిన వందలాది కేసులు శిక్ష పడకుండానే మిగిలిపోయాయి" అని జగన్ పేర్కొంటూ, ఇది శాంతిభద్రతల పూర్తి వైఫల్యమని అన్నారు. టీడీపీ ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయం, ప్రజా భద్రతను నాశనం చేసిందని కూడా ఆయన ఆరోపించారు. "ఓట్లు దక్కించుకోవడానికి 'సూపర్ సిక్స్', 'సూపర్ సెవెన్' వంటి బూటకపు హామీలిచ్చారు, కానీ అధికారంలోకి వచ్చాక ప్రతీ హామీని మోసం చేశారు. ప్రజలు ఇప్పుడు మిమ్మల్ని విఫలమైన, అవినీతిపరుడైన, అసమర్థ ముఖ్యమంత్రిగా చూస్తున్నారు" అని జగన్ విమర్శించారు. జవాబుదారీతనం నుంచి తప్పించుకోవడానికి చంద్రబాబు ఫేక్ న్యూస్ ఫ్యాక్టరీలు, మీడియా మానిప్యులేషన్‌ను ఉపయోగించి అబద్ధాలు ప్రచారం చేస్తూ, ప్రజల దృష్టిని మళ్లిస్తున్నారని జగన్ ఆరోపించారు. "చంద్రబాబు గారూ, మీ డైవర్షన్ పాలిటిక్స్ ఎప్పటికీ పనిచేయవు. ప్రజలు గమనిస్తున్నారు, వారు మిమ్మల్ని నిలదీస్తారు" అని ఆయన హెచ్చరించారు.

# ఉగ్రవాదం ప్రపంచ సమస్యే... ద్వైపాక్షికం కాదు

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ : ఉగ్రవాదాన్ని ప్రపంచ సమస్యగా పరిగణించాలని, కేవలం రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక అంశంగా చూడకూడదని భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేశారు. ఐరోపా దేశాల పర్యటనలో భాగంగా బెల్జియం, లక్సంబర్గ్‌లలో భారత సంతతి ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. చారిత్రకంగా చూస్తే, ప్రపంచవ్యాప్తంగా జరిగిన అనేక ఉగ్రవాద దాడుల మూలాలు పాకిస్థాన్‌తో ముడిపడి ఉన్నాయని ఆయన ఆరోపించారు.బెల్జియంలో జరిగిన కార్యక్రమంలో ఆ దేశ విదేశాంగ మంత్రి మాక్సిమ్ ప్రెవోట్ కూడా జైశంకర్‌తో పాటు పాల్గొన్నారు. ఈ సందర్భంగా, భారతదేశ పురోగతి, దేశ సంపదను కాపాడేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను జైశంకర్ వివరించారు. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం జరిగిన పరిణామాలపై మాట్లాడుతూ, "ఉగ్రవాదం అనేది ఫలానా దేశానిది, మీది కాదు, నాది కాదు అని అనుకోవద్దు. ఇది ఒక ప్రపంచ సమస్య" అని ఆయన అన్నారు.



మీడియా కూడా కొన్నిసార్లు పక్షపాత ధోరణితో వ్యవ హరిస్తుందని, భారత్–పాకిస్థాన్ సమస్యను ద్వైపాక్షిక అంశంగానో లేదా కశ్మీర్ సమస్యగానో చూపిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. "వాస్తవానికి ఉగ్రవాద సమస్య ఇతర దేశాలకు భిన్నంగా ఉంటుంది. కొన్ని సంస్థలు ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహిస్తాయి. కానీ, కొన్ని దేశాలు ఉగ్రవాదాన్ని తమ అధికారిక విధానంగా పెట్టుకుని నిర్వహిస్తున్నాయి" అని జైశంకర్ తీవ్రంగా విమర్శించారు. ఐరోపాలోని ప్రజలు ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని ఆయన సూచించారు. "యూరప్‌లో కూడా ఉగ్రవాద దాడులు జరుగుతున్నాయి. కానీ, దానిని రెండు దేశాల మధ్య అంశంగా ఎవరూ చూడరు. వారి పొరుగు దేశాల్లో ఏదీ ఉగ్రవాదాన్ని అధికారిక విధానంగా పెట్టుకోలేదు. ఇది ఏ రెండు దేశాలకు సంబంధించిన అంశమని నేను భావించడం లేదు. ఉగ్రవాదం కేవలం భారత్‌కు సంబంధించిన సమస్యే కాదు. గత 20–30 ఏళ్లుగా గమనిస్తే, చాలా ఉగ్రదాడుల మూలాల దర్యాప్తులు పాకిస్థాన్‌లోకి వచ్చి ఆగిపోతాయి" అని ఆయన వ్యాఖ్యానించారు.

అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై చర్చలు

అంతకుముందు ఫ్రాన్స్‌లో పర్యటించిన జైశంకర్, అమెరికాతో వాణిజ్యపరమైన అంశాలపై కీలక ప్రకటన చేశారు. అమెరికా కొన్ని భారతీయ ఉత్పత్తులపై విధించిన టారిఫ్‌ల సస్పెన్షన్ గడువు ముగిసేలోపే ఆ దేశంతో ద్వైపాక్షిక ఒప్పందం కుదుర్చుకుంటామని ఫ్రాన్స్‌కు చెందిన 'లా ఫిగారో' పత్రికకు వెల్లడించారు. ఈ ఏడాది ఏప్రిల్ 2న భారత్‌పై అమెరికా 26 శాతం టారిఫ్‌లు విధించగా, ఆ తర్వాత దానిని జులై 9 వరకు సస్పెండ్ చేసింది. వాస్తవానికి ఏప్రిల్ 2 నుంచే ద్వైపాక్షిక చర్చలు ప్రారంభించినట్లు జైశంకర్ తెలిపారు.

# సంపాదకీయం

## యుద్ధారవాలు నదీబంధనాలు

మధ్యతరగతి ప్రజల్లో వారుణాస్త్రం గురించి తెలియని వారు ఉండరు. ప్రాచీన సాహిత్యంతో పరిచయం లేకపోయినా పౌరాణిక సినిమాలు కొన్నైనా చూసి ఉంటే దాని మహిమ కొంతైనా అర్థం అవుతుంది. ప్రత్యర్థులను అన్నివైపుల నుంచి నీటి ఉధృతిలో ముంచి ఆయుధాలు ప్రయోగించకుండా కట్టడిచేసి యుద్ధంలో పైచేయి సాధించటం వారుణాస్త్ర ప్రయోగ లక్ష్యంగా ఉండేది. కల్పిత కథల్లో ఊహాస్త్రంగా దాన్ని భావించినప్పటికీ, నీటిని ఆయుధంగా ఉపయోగించుకుని శత్రువును దెబ్బతీయటం అన్ని దేశాల చరిత్రల్లో కనపడుతుంది. కాలువలకు గండికొట్టటం, వంతెనలను కూల్చటం, చెరువులను విషతుల్యం చేయటం, డ్యాంల్లో నీటిని ఒక్కపెట్టున వదలటం యుద్ధాల్లో ఎన్నో సార్లు జరిగింది. యుద్ధనీతులు, ధర్మాల పాటింపు గురించి గొప్పగా చెప్పుకొన్నా ఆచరణలో వాటికి విరుద్ధంగా జరిగిన దారుణాలే ఎక్కువ. పహల్గాంలో తీవ్రవాదుల కిరాతం తర్వాత మళ్లీ నీటి యుద్ధాల ప్రస్తావనలు ఎక్కువయ్యాయి. ఆ దారుణానికి ప్రతీకార చర్యగా సింధూ జలాల ఒప్పందం అమలును తాత్కాలికంగా నిలిపివేస్తున్నామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన తర్వాత పాకిస్థాన్ పాదాక్రాంతం అవ్వక తప్పదనే వ్యాఖ్యలు వెల్లువెత్తాయి. సింధూ జలాలను కట్టడి చేస్తే పాకిస్థాన్ నవనాడులూ కుంగిపోతాయని ప్రభుత్వవర్గాల అంచనాలతో ఏకీభవించే వారందరూ ప్రకటనలతో హోరెత్తించారు. సింధూ జలాల ఒప్పందాన్నీ అది కుదరటానికి జరిగిన 10 ఏళ్ల కసరత్తునీ లోతుగా పరిశీలించిన వారు.. దాన్నుంచి వైదొలగటం అంతతేలిక కాదనే విషయాన్ని పదేపదే చెబుతున్నా దాన్ని పట్టించుకునే వారి సంఖ్య తక్కువగానే ఉంది. ఒప్పందం కుదిరి 65 ఏళ్లు అవుతున్నా భారత్ తనకు కేటాయించిన జలాలనే ఇంకా పూర్తిగా ఉపయోగించుకోలేదు. అనుకున్న విధంగా జలవిద్యుత్తు ప్రాజెక్టులనూ సకాలంలో కట్టలేకపోయింది. లభించిన నీటిని పూర్తిగా ఉపయోగించుకోటానికి ఇంకా పదేళ్లు పట్టొచ్చు. కనీవినీ ఎరగనంత వేగంతో ఇప్పుడు ప్రాజెక్టులను కట్టి నీటిని నిలువరించినంత మాత్రాన పాక్ నుంచి తీవ్రవాదం ముప్పు ఆగుతుందన్న భరోసా లేదు! మత భావజాలం ఆధారంగా తలెత్తే తీవ్రవాదాలు ప్రభుత్వాలను సైతం ఖాతరుచేయని పరిస్థితులే చాలా చోట్ల ఉన్నాయి. ఒకనాటి రష్యాని దెబ్బతీయటానికీ, కమ్యూనిస్టు భావజాలం విస్తరించకుండా ఉండటానికీ ఇస్లామిక్ తీవ్రవాదానికి అమెరికా అండదండలు అందించింది. గల్ఫ్, అరబ్బు దేశాల్లో రాచరిక, మత రాజ్యాలకు దశాబ్దాలపాటు చేదోడు వాదోడుగా నిలబడింది. ఇప్పటికీ నిలుస్తోంది. ఇస్లామిక్ తీవ్రవాద శక్తులు తనకు ముప్పుగా పరిణమించే స్థాయికి వచ్చినప్పుడు మాత్రమే 'వార్ ఆన్ టెర్రర్' అంటూ యుద్ధాలు మొదలుపెట్టి వాటిని సైతం మధ్యలో వదలివేసింది. ఆఫ్ఘనిస్థాన్‌ను మళ్లీ తాలిబన్లకు అప్పగించటమే ఇందుకు నిదర్శనం. అమెరికా ప్రత్యక్ష, పరోక్ష ఆశీస్సులు లేని నిరంకుశ, అప్రజాస్వామిక దేశాలను ఇప్పటికీ వేళ్లమీద లెక్కించొచ్చు. తీవ్రవాద, మతతత్వ భావజాలాలను ఓడించటంలో హింస, అణచివేత, ఆయుధ ప్రయోగాల పాత్ర ఉన్నా వాటితోనే అవి సమసిపోయిన సంఘటనలు ఆధునిక చరిత్రలో కనపడవు. తీవ్రవాదం పట్ల ఆకర్షితంకాని రీతిలో ఆర్థిక ఫలాలనూ భద్రమైన జీవితాన్నీ ప్రజలకు అందించటమే అసలు పరిష్కారం అన్నది కాదనలేని సత్యం. తీవ్రవాద సంస్థలకూ బృందాలకూ నాయకత్వం వహించే వారు పైవర్గాల నుంచి వచ్చినా ఆయుధధారులై ముందుండే వాళ్లలో అట్టడుగువర్గాలే ఎక్కువ. ఆర్థికంగా ఫలాలు దక్కని అసంతృప్తులే తీవ్రవాదానికి అసలుసిసలైన పదాతిదళాలుగా వ్యవహరిస్తున్నారు. భారత ఉపఖండంలో నదీ వ్యవస్థలు చాలా సంక్లిష్టమైనవి. కోట్లమందిని ప్రభావితంచేసే ఆ వ్యవస్థలను లక్ష్యంగా చేసుకుని తీవ్రవాదాన్ని కట్టడి చేయాలనుకోవటం వ్యూహాత్మకంగా ప్రమాదాలూ సవాళ్లతో కూడుకున్నది. వాతావరణ మార్పులతో నదీ వ్యవస్థలు ఇప్పటికే అల్లకల్లోలం అవుతున్నాయి. పరిస్థితులు ఇలాగే కొనసాగితే రానున్న కొన్ని దశాబ్దాల్లో పంటల దిగుబడుల్లో 10 నుంచి 40 శాతం లోపు కోతలుపడే ప్రమాదం ఉందన్న హెచ్చరికలను పర్యావరణ శాస్త్రవేత్తలు చేస్తున్నారు. 2010 జులైలో పడిన భారీ వర్షాలతో సింధూనది పరివాహక ప్రాంతం కకావికలైంది. పాకిస్థాన్‌లో అయిదో వంతు భూభాగం వరద తాకిడికి గురైంది. రెండు కోట్ల మంది తీవ్ర ఇబ్బందుల పాలయ్యారు. 140 లక్షల మంది ఇళ్లను పోగొట్టుకున్నారు. వేలమంది చనిపోయారు. ఆర్థిక వృద్ధిలో 2 శాతం కోతపడింది. నదుల పరివాహక ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణ చర్యలు తీసుకోకుండా డ్యాంలు కట్టుకుంటూ పోయి, వాటిని రాజకీయ కారణాలతో నియంత్రించటం మొదలుపెడితే 2010 నాటి తరహా బీభత్సాలను ఎదుర్కోవటం ఇంకా కష్టమవుతుంది. మానవ ధనదాహ కార్యకలాపాల ప్రమేయంతో హిమాలయ నదుల ప్రవాహ ప్రకోపం ఊహించని రీతిలో వ్యక్తమవుతోంది. పాక్‌తో పాటు భారత్, బంగ్లాదేశ్‌లకు ఆ ప్రమాదం ఏదోరకంగా ఎదురవుతూనే ఉంది. గంగ, బ్రహ్మపుత్ర నదులకు తరచూ వస్తున్న వరదలే ఇందుకు నిదర్శనం. సముద్రమట్టాల పెరుగుదలకూ అదే ప్రధాన కారణం. సింధూ దాని ఉపనదుల కింద ఈనాటి వ్యవసాయానికి ఉన్న చరిత్ర కొంత విశిష్టమైంది.

## నివురుగప్పిన నిప్పు



తుపాను ముందర ప్రశాంతత అంటే ఇదేనేమో! కొద్దివారాలుగా మణిపుర్ కొంత ప్రశాంతంగా ఉందని భ్రమిస్తున్నంత సేపు పట్టలేదు... ఆ రాష్ట్రం మరోసారి భగ్గుమంది. గత రెండేళ్ళుగా జాతి ఘర్షణల మధ్య చిక్కుకొని విలవిలలాడుతున్న ఈశాన్య రాష్ట్రం మళ్ళీ పతాక శీర్షికలకు ఎక్కింది. 2023 అల్లర్ల వేళ అనేక నేరాలకు పాల్పడినట్టు ఆరోపణలను ఎదుర్కొంటున్న మైతేయ్‌ల ర్యాడికల్ సంస్థ 'అరంబై తెంగోల్' (ఏటీ) నేత కనాన్ సింగ్‌ను సీబీఐ అరెస్ట్ చేయడంతో ఆదివారం ఉద్రిక్తత పెచ్చరిల్లింది. భగ్గుమన్న నిరసనల మధ్య రాష్ట్రంలో పలుచోట్ల కర్ఫ్యూ, అయిదు రోజుల పాటు ఇంటర్నెట్‌పై నిషేధం విధించాల్సి వచ్చింది. వివిధ పార్టీల ఎమ్మెల్యేలు 23 మంది ఆదివారం వెళ్ళి, గవర్నర్‌ను కలసి పరిస్థితిని వివరించి, సామరస్యపూర్వక పరిష్కారానికై అర్థించారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. వెరసి, కేంద్రం సుదీర్ఘ జాప్యం తర్వాత ఫిబ్రవరిలో ఎట్టకేలకు అసమర్థ బీరేన్ సింగ్ సర్కార్‌ను తప్పించి రాష్ట్రపతి పాలన విధించిందన్న మాటే గానీ, మణిపుర్‌ను యథాపూర్వ స్థితికి తీసుకురాలేకపోయింది. తాజా పరిణామాలే అందుకు నిలువెత్తు నిదర్శనం. మైతేయ్‌లకు ఎస్టీ హోదాను ఇవ్వడాన్ని కుకీ వర్గ ప్రజానీకం తీవ్రంగా వ్యతిరేకించడం రెండేళ్ళ క్రితం జాతుల మధ్య తీవ్ర ఘర్షణకు దారి తీసింది. ఆర్థిక ప్రయోజనాలు, భూయాజమాన్యంపై అసలే దీర్ఘకాలంగా రెండు వర్గాల మధ్య నెలకొన్న అసంతృప్తి ఆ తాజా పరిణామంతో మరింత చిచ్చు రేపింది. అలా 2023 మే 3 నుంచి రాష్ట్రం అక్షరాలా తగలబడుతూనే ఉంది. ఈ ఘర్షణల వల్ల 270 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, వేల సంఖ్యలో ప్రజలు నిరాశ్రయులయ్యారు. బీరేన్ సింగ్ సారథ్యంలోని అప్పటి బీజేపీ ప్రభుత్వం తమ రాజకీయ ప్రయోజనాల రీత్యా ఒక వర్గానికి కొమ్ము కాస్తూ, పక్షపాతధోరణితో వ్యవహరించినట్టు ఆది నుంచీ ఆరోపణలున్నాయి. చివరకు భద్రతా దళాలు సైతం మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడినట్టు వార్తలొచ్చినసంగతి మర్చిపోలేం. ప్రజలు, ప్రతిపక్షాల నుంచి ఎన్ని విమర్శలు వచ్చినా, బీరేన్‌ను మార్చడానికి ఇష్టపడని బీజేపీ అధిష్ఠానం తీరా గత ఫిబ్రవరిలో ఆయనను పక్కకు తప్పించినా పుణ్యకాలం గడిచిపోయింది. 2022 ఫిబ్రవరి నాటి ఎన్నికల్లో బీజేపీ మెజారిటీ మద్దతు కూడగట్టుకొని అధికారం చేపట్టినా, పట్టుమని పదిహేను నెలలకే రాష్ట్రంలో ఘర్షణ వాతావరణం నెలకొంది. మొత్తం 60 మంది సభ్యు లున్న మణిపుర్ అసెంబ్లీలో నిజానికి బీజేపీకి 37 మంది ఎమ్మెల్యేలున్నారు. రాష్ట్రం అతలాకుతల మవుతున్న వేళ... బీరేన్ స్థానంలో అన్ని వర్గాలకూ అనుకూలుడైన కొత్త వ్యక్తిని సీఎం కుర్చీలో కూర్చోబెట్టి, రాష్ట్రపతి పాలనను నివారించి ఉండవచ్చు. కానీ, సీఎం అభ్యర్థిపై సొంత పార్టీలోనే ఏకాభిప్రాయం కుదరలేదు. పైగా, కుకీజో వర్గానికి చెందిన పార్టీ ఎమ్మెల్యేలు ఏడుగురు ఘర్షణలు మొదలైన నాటి నుంచి సభకు దూరంగా ఉండడం ఆ పార్టీకి తలనొప్పిగా తయారైంది. చివరకు, ఘర్షణలు మొదలైన 21 నెలల తర్వాత రాష్ట్రపతి పాలనే శరణ్యమైంది. కానీ, అప్పటికే చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్టయింది. ఈశాన్య భారత అభివృద్ధికి తామే బాటలు వేస్తున్నామంటున్న పాలక పార్టీ మణిపుర్ వ్యవహారాన్ని సరైన రీతిలో చక్కదిద్దలేకపోయిందన్న శాశ్వత అప్రతిష్ఠను మూటగట్టుకోవాల్సి వచ్చింది. రాష్ట్రపతి పాలన విధించినా, పర్వత ప్రాంత రాష్ట్రంలో పరిస్థితి నేటికీ నివురు గప్పిన నిప్పులానే ఉందని శని, ఆదివారం నాటి ఘటనలు మరోమారు ఋజువు చేశాయి. అక్కడి ఉద్రిక్తతను ప్రపంచానికి నివేదిస్తున్న విలేఖరులు సైతం శనివారం భద్రతా బలగాల దాడికి గురయ్యారు. పాత్రికేయులపై రాష్ట్రంలో పదే పదే జరుగుతున్న దాడులకు నిరసనగా చివరకు సోమవారం మణిపుర్‌లోని ప్రధాన పత్రికలన్నీ తమ పేపర్‌లో సంపాదకీయ స్థానాన్ని ఖాళీగా వదిలేశాయి. పత్రికలన్నీ సమష్టిగా నిలిచి ఇలా అరుదైన రీతిలో తమ నిరసన తెలియ జేయడం ఓ బలమైన సందేశం. మణిపుర్‌లో ఇప్పటికీ మామూలు పరిస్థితులు లేవనడానికి ప్రతీక. అసలు రెండేళ్ళ క్రితం ఘర్షణలు చెలరేగగానే ఆ ఏడాది జూన్ 4న కేంద్రం ముగ్గురు సభ్యుల విచారణ సంఘం వేసింది. పదే పదే పొడిగింపుల ప్రహసనంతో సదరు సంఘం కాలపరిమితి ఈ ఏడాది నవంబర్ దాకా దేకింది. అప్పటికైనా ఆ సంఘం కొత్తగా తేల్చేదేమిటో, దాని నివేదికతో ఒరిగేదేమిటో చెప్పలేం. రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థ కుప్పకూలిందని 2023 ఆగస్టులో సుప్రీమ్ కోర్ట్ వ్యాఖ్యానించినా మన ఏలికలకు చీమ కుట్టినట్టయినా లేదు. నష్టనివారణలో చిత్తశుద్ధి కరవైంది. రాష్ట్రపతి పాలనతో పరిస్థితి మెరుగువతుందనుకుంటే అడియాసైంది. గవర్నర్ సైతం ఇంఫాల్ విమానాశ్రయం నుంచి ఇంటికి హెలికాప్టర్‌లో వెళ్ళాల్సిరావడం దిగ్భ్రాంతికరం. సాక్షాత్తూ బీజేపీ ఎంపీ ఒకరు 2020లో స్థాపించిన 'ఏటీ' సాయుధ పౌరసైన్యంగా మారి హింసకు పాల్పడి, ఆయు ధాలను కొల్లగొట్టినట్టు కథనం. ఎవరెన్నిమార్లు అభ్యర్థించినా, ఇప్పటికీ ఆయుధాలను అప్పగించ లేదు. రేపు అవి మరే నేరగాళ్ళ చేతిలో పడి, ఎక్కడకు దారి తీస్తాయో ఊహించలేం. గతంలో పలు తీవ్రవాద వర్గాలు నిషేధానికి గురైనా, ఇప్పటికీ ఏటీని ఎందుకు నిషేధించలేదంటే జవాబూ లేదు. ఇంత జరుగుతున్నా ప్రధాని పెదవి విప్పకపోవడం, ప్రపంచమంతా తిరుగుతున్నా ఈశాన్యంలో పర్యటించి భరోసా ఇవ్వకపోవడం సమర్థించలేం. ఇప్పటికైనా తీవ్రతను గుర్తించి, విభిన్న వర్గాల మధ్య సామరస్యానికి కృషి చేయాలి. హింస కన్నా అభివృద్ధి ముఖ్యమని నచ్చజెప్పాలి. వేలాది సగటు మణిపురీలు అనేక నెలలుగా శరణార్థి శిబిరాల్లో తలదాచుకోవాల్సి రావడం అన్ని పార్టీల సమష్టివైఫల్యం. ఇది ఇలాగే కొనసాగితే మానవత్వానికే మాయనిమచ్చ. దేశసమగ్రతకే ప్రమాదం.

## సుపరిపాలన దిశగా నవ్యాంధ్ర



దేశ రాజకీయాల్లో పదిహేనేళ్ళు ముఖ్యమంత్రి, మరో పదిహేను సంవత్సరాలు ప్రతిపక్ష నాయకుడుగా రికార్డు ఆయన సొంతం. అడుగడుగునా ఎన్నో ఒడిదొడుకులు. ఎప్పటికప్పుడు ఎన్నో సవాళ్లూ సంక్షోభాలు. అలాంటి సమయాల్లో కూడా ధైర్యంగా నిలబడి, అవకాశాలను వెతుక్కుంటూ సవాళ్లను అధిగమించుకుంటూ సాగుతున్నారు.

### ప్రభుత్వ విద్య అభివృద్ధికి ఏమి చేద్దాం.. ?!

ముఖ్యంగా గత 5 ఏళ్లలో ఆయన ఎదుర్కొన్నన్ని సమస్యలు, సవాళ్లు, వేధింపులు అన్నీ ఇన్నీ కావు. అదే మరొకరైతే రాజకీయాల నుంచి తప్పుకునేవారు. మరో పార్టీ అయితే చెల్లాచెదురు అయిపోయేది! కానీ 74 ఏళ్ళ వయసులో కూడా చంద్రబాబు నాయుడు అద్భుతమైన పోరాట పటిమ, రాజకీయ చతురతతో ముందుకు సాగుతూ, పార్టీని కాపాడుకుంటూ తనకు తిరుగేలేదనుకున్న జగన్మోహన్ రెడ్డిని మట్టి కరిపించి మళ్లీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే సుపరిపాలన అందించారు. చంద్రబాబు రాజకీయ ప్రస్థానాన్ని రెండుగా విభజించి చూస్తే రాష్ట్రాభివృద్ధి కోసం తపించే ముఖ్యమంత్రిగా కనిపిస్తారు.

నాలుగో ఆర్థిక వ్యవస్థ కోసం..ఇంకా ఎన్నెన్నో మైళ్లు నడవాలి!

### రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యత

ఏడాది క్రితం ప్రజలు ఇచ్చిన అధికారాన్ని రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యతగా భావించి ప్రతి రోజూ పనిచేస్తున్న తనదైన శైలిలో పాలనను సాగిస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నారు చంద్రబాబు. ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేందుకు ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేసేందుకు పాలనను గాడిన పెట్టి...సంక్షేమాన్ని అందిస్తూ... అభివృద్ధి పట్టాలెక్కించడంలో ఆయనకు ఆయనే సాటి. రాష్ట్ర విభజన కంటే ఐదేళ్ల జగన్ విధ్వంసక పాలనలోనే రాష్ట్రానికి ఎక్కువ నష్టం జరిగిందని తెలుసుకున్నారు. ఈసారి అసాధారణ సంఖ్యలో సీట్లు కట్టబెట్టి, కనీవినీ ఎరుగని మెజారిటీలతో కూటమి అభ్యర్థులను గెలిపించి చంద్రబాబుకు మరోసారి పట్టం కట్టారు. అందుకే రాష్ట్ర భవిష్యత్తును చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా తీసుకుని రేయింబవళ్ళు పనిచేస్తున్నారు!

స్కూల్ బ్యాగ్ బరువు తగ్గించేద్దాం!

వ్యవస్థను చక్కదిద్దే పనిలో..

రాష్ట్రాన్ని పునర్నిర్మించాల్సిన బృహత్తర బాధ్యతను భుజస్కంధాలపైనే ప్రజలు ఉంచారు. జగన్ పాలనలో అన్ని వ్యవస్థలూ విధ్వంసమయ్యాక ఆర్థిక వ్యవస్థ కుదేలయ్యాక వచ్చే ఐదేళ్లూ రాష్ట్రాన్ని పరిపాలించడం నల్లేరు మీద బండి నడక కాదని తెలిసినా తన అనుభవంతో దెబ్బతిన్న వ్యవస్థల్ని గాడిన పెడుతున్నారు., తీవ్ర నిరాశా నిస్పృహల్లో కూరుకుపోయిన యువతకు మళ్లీ భరోసా ఇచ్చి, ఉపాధి కల్పనకు బాటలు వేయడం, ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడం, అమరావతి, పోలవరం ప్రాజెక్టులను పూర్తిచేయడం, పెట్టుబడిదారుల్లో మళ్లీ విశ్వాసాన్ని పాదుకొల్పి పరిశ్రమల్ని తేవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, యువ నాయకుడు నారాలోకేష్‌లు అహరహం శ్రమిస్తున్నారు.!

కార్పొరేటు స్కూళ్ల ఫీజులను నియంత్రించరా?

కేంద్రం నుంచి నిధుల వెల్లువ

జగన్ తన 5 ఏళ్ల పాలనలో 94 కేంద్ర ప్రభుత్వ పథకాలను నిర్వీర్యం చేశాడు. వాటిలో 74 పథకాలను పునరుద్ధరించారు సీఎం చంద్రబాబు. వాటికి తగిన నిధులను, వెనుకబడిన జిల్లాలకు ఇవ్వాల్సిన ప్రత్యేక ప్యాకేజీని, అనకాపల్లి జిల్లాలో స్టీల్ ప్లాంట్ కు ముడి ఖనిజ సరఫరా గురించి ప్రధాని మోడీతో సంప్రదించి రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు సీఎం చంద్రబాబు. ఇప్పటికే పోలవరానికి రూ. 12,127 కోట్లు, అమరావతి నిర్మాణానికి రూ. 15,000 కోట్లను చంద్రబాబు సాధించారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లుకు, కడప జిల్లా కొప్పర్తికి రూ. 25 కోట్ల పెట్టుబడితో పారిశ్రామిక హబ్ లను సాధించారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలకే కాకుండా ప్రకాశం జిల్లాకు కూడా ప్రత్యేక ప్యాకేజీని సాధించారు. విశాఖ రైల్వే జోన్‌ను సాధించిన ఘనత చంద్రబాబుదే.

### అమలు దిశగా సూపర్ హామీలు

సూపర్ -6 హామీలు అమలు దిశగా అడుగులు పడ్డాయి. వచ్చే ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు సాధించే విధంగా ప్రభుత్వం ముందుకు సాగుతున్నది. గత ఏడాది పాలనలోనే 6.5లక్షల కోట్లు పెట్టుబడులు రప్పించడం చంద్రబాబు పాలన దక్షతకు నిదర్శనం.. వీటిద్వారా 4.5 లక్షల ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ఇది తొలి అడుగు మాత్రమేనని చెప్పాలి. ఎన్‌టిపిసి, బిపిసిఎల్, ఆర్సెలర్ మిట్టల్, టాటా రెన్యువబుల్ పవర్, నక్కపల్లి బల్క్ డ్రగ్, రైల్వే జోన్, రిలయన్స్ సిబిజి ప్లాంట్ వంటివి ముందుకు రావడంలో చంద్రబాబు, లోకేష్‌ల కృషి అమోఘం. మెగా డిఎస్సీలో భాగంగా 16347 టీచర్ పోస్టుల భర్తీ ప్రక్రియ ఒక చరిత్రే.. గత ప్రభుత్వం పెన్షన్ రూ. 1000 పెంచడానికి ఐదేళ్లు తీసుకుంటే, చంద్రబాబు పాలనలో ఒకేసారి వెయ్యి పెంచి, వికలాంగుల పెన్షన్ రూ. 6వేలు చేసి వారి జీవితాల్లో చంద్రోదయం నింపారు.. పెన్షన్ల కోసమే రూ. 50వేల కోట్లు ఖర్చు చేస్తున్నారంటే, అదీ ఎన్డీఏకూటమి ప్రభుత్వం చిత్తశుద్ధి. ప్రతి ఏటా 3 ఉచిత గ్యాస్ సిలండర్ల పథకాన్ని ప్రారంభించాం, తొలివిడతలో కోటి కుటుంబాలకు ఉచిత సిలండర్లు ఇచ్చిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమే.

### వయసు ఛాయలు సోకని నాయకుడు

చంద్రబాబు మనసుకు వయసు ఎప్పుడూ ప్రతిబంధకం కాలేదు. చంద్రబాబు దేహానికి సైతం వయసు ఛాయలు సోకక పోవటం విశేషం. ఊపిరిసలుపని పర్యటనలు వున్నప్పటికీ, గంటల తరబడి వాహనంపై నిలబడి వుండటం, అనర్గళంగా ఉపన్యాసం ఇస్తుండటం చూసిన వారెవరైనా చంద్రబాబుకు వయసు మీరింది అనగలరా అప్పట్లో ఎన్టీఆర్, ఇప్పుడు చంద్రబాబుకు మాత్రమే అది సాధ్యమయింది. ప్రజాసంక్షేమం పట్ల వున్న శ్రద్ధ, చిత్తశుద్ధి, నిబద్ధత కారణంగానే చంద్రబాబుకు అంతటి శక్తి వచ్చిందనేది నిర్వివాదాంశం. ఆ సంకల్ప బలమే చంద్రబాబుకు శ్రీరామరక్ష.

## ప్రభుత్వ విద్య అభివృద్ధికి ఏమి చేద్దాం.. ?!

దశాబ్దకాలంలో గత ప్రభుత్వం కులాలు, మతాల పేరుతో ఇబ్బడిముబ్బడిగా గురుకులాలను ఏర్పాటు చేసింది. అయితే అద్దె భవనాల్లో ఏర్పాటైన ఆ గురుకులాల్లో అరకొర సౌకర్యాలతో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అయితే కొత్త ప్రభుత్వం సాధారణ పాఠశాలల అభివృద్ధిని పక్కనపెట్టి, రాజకీయ లబ్ది ఆశించి, ప్రచారం కోసం కొత్త పాఠశాలలు ప్రారంభిస్తున్నాయి. విద్యాభివృద్ధి అంటే ఉన్న విద్యాసంస్థలను అభివృద్ధి చేసుకోవడం. కానీ కొత్త వ్యవస్థను ప్రవేశపెట్టడంతో విద్య అభివృద్ధి కాకపోగా పరోక్షంగా నష్టాన్ని కలిగిస్తోంది.

సుపరిపాలన దిశగా నవ్యాంధ్ర

రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలోని పాఠశాల విద్య గత కొన్ని దశాబ్దాలుగా ప్రజల విశ్వాసం పొందలేక, మూతపడుతున్న బడుల సంఖ్య సంవత్సరం వారీగా పెరుగుతూనే ఉంది. మూతబడిన బడులను తెరిపించాలనే ఆలోచన గానీ, ప్రణాళిక గాని ప్రభుత్వానికి లేకుండా పోయింది. ప్రజలు కూడా తమ గ్రామంలో దశాబ్దాల క్రితం ప్రారంభించిన బడి మూతబడితే పట్టించుకోని పరిస్థితి ఉంది. అందుకే ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలు తమ పిల్లలను గ్రామాల నుండి వాహనాల ద్వారా ప్రైవేటు స్కూళ్లకు పంపుతున్నారు.

నాలుగో ఆర్థిక వ్యవస్థ కోసం..ఇంకా ఎన్నెన్నో మైళ్లు నడవాలి!

అమల్లోకి వచ్చి 75 ఏళ్లయినా..

1948లో అంతర్జాతీయ మానవ హక్కుల ఒప్పందంపై సంతకం చేసిన 90 దేశాల్లో మన దేశం ఒకటి. ఈ ఒప్పందంలోని 28 వ ఆర్టికల్ అందరికీ విద్య అందించే బాధ్యత ప్రభుత్వానిదేనని చెప్తుంది. 1950లో అమల్లోకి వచ్చిన రాజ్యాంగం అందరికీ విద్యను అందిస్తాననే హామీని 45వ ఆర్టికల్ ద్వారా ఆదేశిక సూత్రాల్లో చేర్చింది. అయితే రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లయినా దీనిని అమలు చేయలేదు. కోర్టు ఆదేశాల మేరకు 2009 రాజ్యాంగ సవరణ ద్వారా సంక్రమించిన విద్యా హక్కు కూడా ఉల్లంఘించబడుతుంది. కామన్ స్కూల్ విద్యా విధానం ద్వారా అందరికీ ఉచిత విద్య అందించాలి. అందుకు జీడీపీలో ఆరు శాతం నిధులను, కేంద్ర ప్రభుత్వం తన బడ్జెట్‌లో 10% నిధులను, రాష్ట్ర ప్రభుత్వం 30% నిధులను విద్యారంగానికి కేటాయించాలి. కానీ కేటాయించలేదు.

స్కూల్ బ్యాగ్ బరువు తగ్గించేద్దాం!

విద్యా కమిషన్ సిఫారసులు..

ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం స్థితి గతులను పరిశీలించడానికి విద్యా కమిషన్‌ను నియమించింది.. ఈ కమిషన్ చేసిన సిఫారసులలో మొదటిది ప్రతి మండలంలో ఎంపిక చేసిన 3 ఉన్నత పాఠశాలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్(%టూ%) ఏర్పాటు చేయాలి. ఇందులో విద్యార్థుల సంఖ్య 1500-1800 వరకు ఉండాలి. ఇది నర్సరీ నుండి ఇంటర్ స్థాయి వరకు ఉండాలి. ఇందుకు 4-5 ఎకరాల స్థలం అవసరం. బడ్జెట్ 12 కోట్లు. రెండోది ప్రతి మండలంలో 4 తెలంగాణ ఫౌండేషన్ స్కూల్స్ (%ఖీ%) ఏర్పాటు చేయాలి. ఇందులో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ, 1,2 తరగతుల వరకు ఉండాలి. ఇందుకు కనీసం ఎకరన్నర స్థలం అవసరం. బడ్జెట్ 3.5 కోట్లు. అంటే దశల వారీగా 5 సంవత్సరాల కాలంలో రాష్ట్రంలోని 632 మండలాల్లో %టూ, ఖీ%లు ఏర్పాటుకు అయ్యే ఖర్చు 31,600 కోట్లు. మూడోది డ్వాక్రా గ్రూపు మహిళలకు బస్సులు కొనడానికి రుణాలు ఇచ్చి ఇవే బస్సులను ఈ %టూ,ఖీ%లకు విద్యార్థుల రవాణాకు ఉపయోగించాలని సిఫారసులను చేశారు.

కార్పొరేటు స్కూళ్ల ఫీజులను నియంత్రించరా?

ఉపాధ్యాయ శిక్షణ..

రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో ఉపాధ్యాయ శిక్షణా కళా శాలలు నాలుగు, జిల్లా స్థాయిలో డైట్ కళాశాలలు పది ఉన్నాయి. ఈ కళాశాలల్లో ప్రొఫెసర్, అధ్యాపక, లెక్చరర్ పోస్టులు ఖాళీగా ఉండడంతో ఉపాధ్యాయుల శిక్షణ నామ మాత్రమైంది. మూడు దశాబ్దాలుగా ప్రభుత్వ విధానాలు మారడంతో ప్రైవేట్ రంగంలో ఉపాధ్యాయ శిక్షణా కళా శాలలు పెరిగిపోయాయి. వీటిలో కూడా శిక్షణ నాసిరకంగా ఉండడంతో ఉపాధ్యాయులలో వృత్తి పరమైన నాణ్యత తగ్గిపోయింది. అందుకే శిక్షణా కళాశాలలను పటిష్టం చేయాలి.



ప్రభుత్వ కర్తవ్యాలు..

బాల బాలికలు అందరికీ సమానమైన నాణ్యమైన విద్య అందించడానికి పాఠశాల విద్యను పటిష్టమైన ఏకరూప విధానాలతో అమలు చేయాలి. ఉపాధ్యాయ శిక్షణా కళాశాలలోని ఖాళీలన్నింటిని శాశ్వత ప్రాతిపదికన అర్హులైన అభ్యర్థులతో భర్తీ చేసి పటిష్టం చేయాలి. పర్యవేక్షణ అధికారుల పోస్టులను భర్తీ చేస్తూ అన్ని ప్రభుత్వ/జిల్లా పరిషత్/మండల పరిషత్ పాఠశాలలు, గిరిజన సంక్షేమ, ఎయిడెడ్ పాఠశాలలు, యాజమాన్యాలలోని గురుకులాలు, మోడల్, కేజీబీవీ పాఠశాలలను విద్యాశాఖ పరిధిలోనే పర్యవేక్షణ జరిగేలా చూడాలి. పాఠ శాలల్లోని ఖాళీ పోస్టులన్నీ విద్యా సంవత్సరం ప్రారంభంలోనే భర్తీ అయ్యేలా నియామకాలు, పదోన్నతులు, బదిలీలు నిర్వహించే శాశ్వత విధానాన్ని రూపొందించాలి.

బోధనేతర పనులు అప్పగించకుండా..

విద్యా సంవత్సరం ప్రారంభంలోనే అకడమిక్ క్యాలెండర్‌ను రూపొందించి సంవత్సరకాలం అంతా మార్పులు లేకుండా అమలు చేయాలి. ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించకుండా బోధన పైననే కేంద్రీ కరించే వాతావరణాన్ని సృష్టించాలి. యాప్‌లతో రిపోర్టులు, సర్వేల బాధ్యత లేకుండా విద్యాపాలన ఉండాలి. పర్యవేక్షణ అధికారులైన ఎంఈఓ, డిప్యూటీ విద్యాధికారులకు కూడా పర్యవేక్షణేతర పనులు ఉండకూడదు. పాఠశాలలన్నింటికి అవసరమైన మౌలిక సౌకర్యాలు కల్పించాలి.

## రాజధాని ప్రాంత మహిళలను అవమానపరచిన వారిపై చర్యలు తీసుకోవాలి

మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి
తెలుగుదేశం పార్టీ నాయకులు



కడప (కదిలించే వార్త) జున్ 10: రాష్ట్ర రాజధాని అమరావతి ప్రాంత మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పాత్రికేయులు కృష్ణంరాజు ను, చర్చకు నేతృత్వం వహించిన సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసులపై, టీవీ ఛానల్ యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం విలేకరులతో మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల పక్షం వహించాల్సిన ఛానల్ మహిళలపై అగౌరవంగా, అవమానకరంగా అవాస్తవ విషయాలను ప్రసారం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. టీవీ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై టీవీ ఛానల్ యాజమాన్యం మౌనం వహించడం బాధాకరమన్నారు. వారు వెంటనే రాజధాని మహిళలకు క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ఫిర్యాదు చేస్తామన్నారు.

## కుబీర్ గ్రామంలో రోడ్డుపై పారుతున్న వరద నీరు

ప్రతినిధి డాక్టర్ సాప పండరి

**తక్షణమే శుభ్రపరుస్తామని హామీ ఇచ్చిన కుబీర్ మండల ఎంపీడీవో, ఎంపీఓ**



కడప (కదిలించే వార్త) జున్ 10: సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ ఆదేశానుసారం కుబీర్ గ్రామంలో నిన్న రాత్రి 10 గంటలకు కురిసిన కేవలం ఒక గంట వర్షానికే,మురికి కాలువలు శుభ్రంగా లేకపోవడంతో రోడ్డుపైకి వచ్చాయని, అలాగే విట్టలేశ్వర మందిర ప్రాంగణంలోకి,గ్రామంలోని శిల్పా కళాధామం వద్ద మురికి కాలువ చెత్తాచెదారంతో నిండుక పోవడంతో, ఇండ్లలోకి వరద నీరు వచ్చాయని మహిళలు వాపోతున్నట్టు,వర్షాకాల ప్రారంభంలోనే ఇలా ఉంటే, తర్వాత వరద నీటి తీవ్రత ఎలా ఉంటుందో అర్థం చేసుకోవాలని సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి కుబీర్ మండల ఎంపీడీవో గంగాసాగర్ రెడ్డికి, ఎంపీపీ గంగా మోహన్కు వివరించగా,అధికారులు తక్షణమే మురికి కాలువలను శుభ్రపరుస్తామని,ఇకపై వీటి సమస్య ఉండకుండా చూస్తామని హామీ ఇచ్చినట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా చంపతి, వద్నప్ లక్ష్మణ్, మహిళలు, గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా బొమ్మన సుబ్బరాయుడు జన్మదిన వేడుకలు




కడప(కదిలించే వార్త) జున్ 10: బిజెపి కడప పార్లమెంటు కన్వీనర్ బొమ్మ సుబ్బరాయుడు జన్మదిన వేడుకలను వైద్యంక్షన్ లోని తన కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్ సారధ్యంలో బొమ్మన సుబ్బరాయుడు జన్మదిన వేడుకల సందర్భంగా బారికేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు ముందుగా నిలువెత్తు పూల మాల వేసి బిజెపి నాయకులు బీజేవైఎం నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నా సోదరుడు బొమ్మన విజయ్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరుగుతుంది అన్నారు బిజెపి శ్రేణులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బీరం సుబ్బారెడ్డి, బీజేవైఎం జనరల్ సెక్రెటరీ బి సురేంద్ర, బీజేవైఎం జిల్లా ట్రెజరర్ బి. శ్రీకాంత్, నీటి సంఘం అధ్యక్షులు వినోద్ కుమార్ రెడ్డి, బీజేవైఎం సోషల్ మీడియా కన్వీనర్ సాయి ఈశ్వర్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్ నాయుడు, పవన్, అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## అక్రమ అరెస్టు ఆపాలంటూ పాత్రికేయుల ర్యాలీ


మీడియా స్వేచ్ఛను కాపాడాలని పోలీసే స్టేషన్ లో వినతి





పులివెందుల (కదిలించే వార్త) జున్ 10: సాక్షి టీవీ కో.ఆర్డినేటర్, సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాస్ అక్రమ అరెస్టు, సాక్షి కార్యాలయాలపై దాడులు, పత్రికా విలేకరులు, మీడియా మిత్రులపై జరుగుతున్న ఆక్రమ అరెస్టులను ఆపాలంటూ పులివెందుల జర్నలిస్ట్ ఆసోసియేషన్ ర్యాలీ చేపట్టింది. మంగళవారం పట్టణంలోని స్థానిక పాత బస్టాండు నుంచి మెయిన్ బజార్, పూలంగళ్ల సర్కిల్, కచేరి రోడ్డు మీదుగా అర్బన్ పోలీస్ స్టేషన్కు మీడియా మిత్రులు ర్యాలీగా చేరుకుని ఏఎస్ఐ సిద్ధార్థ. హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జునరెడ్డిలకు వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మీడియా మిత్రులు మాట్లాడుతూ రాష్ట్రంలో పాత్రికేయుల అక్రమ అరెస్టులపై, దాడులు, దౌర్జన్యాలు జరగకుండా చూడాలని, పత్రికా స్వేచ్ఛకు భంగం కలగకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని వారు కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సాక్షి కార్యాలయాలపై దాడులు చేసిన వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో మీడియా మిత్రులు కార్తీక్, రాజు, దామోదర్రెడ్డి, విష్ణువర్ధన్రెడ్డి. ప్రవీణ్, కృష్ణకుమార్, చంద్రమోహన్రెడ్డి. రమణారెడ్డి, జయరామిరెడ్డి, విమన్, సుబ్బారెడ్డి, ప్రకాష్, రాము, రామ్మోహన్, శంకర్, ఓంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ పండు తింటే మాంసం అవసరమే ఉండదు.



పులివెందుల (కదిలించే వార్త) జున్ 10: మన ఆహారం, జీవనశైలి సరిగ్గా ఉన్నప్పుడే ఆరోగ్యం బాగుంటుంది. అందుకే, మన శరీర ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పండ్లు, కూరగాయలతోపాటు మాంసాహారాన్ని తీసుకోవాలి. మాంసాహారాన్ని తినడానికి ఇష్టపడని వారు దానికి సమానమైన ఆహారాన్ని తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ పండులో విటమిన్లు, ఖనిజాలు, కాల్షియం, కార్బోహైడ్రేట్లు, ఎలక్ట్రోలైట్లు, ఐరన్, పొటాషియం, ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల ఇది ఇతర పండ్ల కంటే ఎక్కువ పోషకాలను కలిగి ఉంటుంది. జాక్‌ఫ్రూట్‌లో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. దీంతో డయాబెటిస్ వంటి వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. అలాగే, పనస పండులో తక్కువ గ్లైసెమిక్ సూచిక ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది, గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పనస పండు సహాయపడుతుంది. దీనిలో పొటాషియం, ఫైబర్ వంటి పోషకాలు ఎక్కువగా ఉంటాయి. పనసపండుని మితంగా తీసుకోవడం వల్ల అధిక రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. ఈ పండు అధిక రక్తపోటును నియంత్రించడమే కాకుండా గుండె సంబంధిత ఇతర ఆరోగ్య సమస్యలనూ నివారిస్తుంది, ఈ పండులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థకు సంబంధించిన సమస్యలను తగ్గించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. జాక్‌ఫ్రూట్‌ను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడటమే కాకుండా, మలబద్ధకం సమస్య దూరమవుతుంది. అలాగే, ఈ పండులోని యాంటీఆక్సిడెంట్ లక్షణాలు శరీరంలో ఫ్రీ రాడికల్స్‌కు వ్యతిరేకంగా పనిచేస్తాయి. మన శరీరంలో క్యాన్సర్ కణాలు ఏర్పడకుండా నిరోధించడంలో సహాయపడతాయి.

# దేశంలో డైవర్ట్ రాజకీయాలకు చంద్రబాబు అంబాసిడర్

మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష




కడప (కదిలించే వార్త) జున్ 10: రాష్ట్రంలో ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు డైవర్ట్ రాజకీయాలకు అంబాసిడర్ గా చంద్రబాబు అని డిప్యూటీ సీఎం అంజాద్ భాష అన్నారు. మంగళవారం ఈ సందర్భంగా కడప నగరంలోని మాజీ డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయం నందు విలేకర్ల సమావేశం మాజీ డిప్యూటీ సీఎం పీఏసీ సభ్యులు ఎస్.బి.అంజాద్ భాష మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు డైవర్ట్ రాజకీయాలు చేస్తున్నారు.దేశంలో డైవర్ట్ రాజకీయాలకు చంద్రబాబు అంబాసిడర్ అన్నారు. సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు ను అక్రమంగా అరెస్ట్ చేశారు. 5 దశాబ్దాల పాటు జర్నలిజం రంగంలో ఉన్న ఆయనను ఎలా అక్రమంగా అరెస్ట్ చేసారో ప్రజలు చూసారు.ఆయన అరెస్ట్ ను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పూర్తిగా ఖండిస్తుంది.నికచ్చిగా, నిజాలను నిర్భయంగా బయట పెట్టడమే కొమ్మినేని నైజమన్నారు. కొమ్మినేని శ్రీనివాసరావు అంటే చంద్రబాబుకు అసలు పడదన్నారు. 2014 లో టీడీపీ అధికారంలోకి వచ్చాక అప్పట్లో చంద్రబాబు వైఫల్యాలను బయట పెట్టారు.అప్పట్లో ఎన్టీవీ నుండి కొమ్మినేని శ్రీనివాసరావు ను తొలగించాలని యాజమాన్యం పై ఒత్తిడి తెచారు.చర్చా వేదికలో సీనియర్ జర్నలిస్ట్ కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలను పూర్తిగా ఖండిస్తున్నాం.ఆ స్థానంలో ఎవరు ఉన్నా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఒప్పుకోదు.వెంటనే సాక్షి సంస్థ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు క్షమాపణ చెప్పడం జరిగింది.కావాలని సాక్షి సంస్థ పై, కొమ్మినేని శ్రీనివాసరావు పై అక్రమంగా కేసులు పెట్టారు.ఇచిన హామీలు నెరవేర్చకుండా డైవర్ట్ రాజకీయాలు చేస్తున్నారు. గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రభుత్వం పై ఎన్నో దుష్ప్రచారం చేశారు.ఏబీఎన్, ఈటీవీ, టీవీ 5, మహా టీవీ లో అనేక సార్లు జగన్ పై, ప్రభుత్వం పై తప్పుడు వార్తలతో దుమ్మెత్తి పోశారు. కానీ ఏరోజు జర్నలిస్టులపై కేసులు పెట్టలేదన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారు.. రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎక్కడికి వెళ్ళాడో అర్థం కావడం లేదన్నారు. పదవ తరగతి పరీక్షలో అనేక వైఫల్యాలు బయట పడ్డాయి.లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ అన్ని విధాలుగా వైఫల్యం చెందాడన్నారు. మహిళలకు రక్షణ లేదు కానీ, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల పై ఎందుకు స్పందించరు..? చంద్రబాబు నాయుడు డైవర్షన్ రాజకీయాలు చేయడం అలవాటు అన్నారు. ఐదు దశబ్దల పాటు పని చేసిన కొమ్మినేని శ్రీనివాసులు ని అరెస్ట్ చేయడం దారుణమన్నారు. ఈ అరెస్ట్ ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. కొమ్మినేని అంటే చంద్రబాబు కి సరిపోదు. గతం లో వేరే ఛానల్ లో పని చేసే సమయంలో కొమ్మినేని ని ఇబ్బందులు చేసి అక్కడి నుండి తొలగించారు.లోకేష్ రెడ్ బుక్ పాలన అమలు అవుతున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది... చాలా ఛానల్స్ లో డెబిట్ లు జరుగుతుంటాయి, అక్కడ ఎవరో ఏదో మాట్లాడితే అది కొమ్మినేని మీద ఆపదించడం తప్పు.రాజకీయాలను తప్పుదొవ పట్టించేందుకే ఇలా చేస్తున్నారు.ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఇలా చేయడం సభబు కాదు. ఉచిత బస్సు, అమ్మ ఒడి, నిరుద్యోగ భృతి ఇలా అనేక హామీలు నిర్వీర్యం చేసారు. ప్రజలలో జగన్ కి వచ్చే ఆదరణ చూసి ఓర్వలేకనే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు.జగన్ అనేది పేరు కాదు ఒక ఏమోషన్ మా ప్రభుత్వం లో ఏ ఛానల్ పై కూడా ఇలాంటి కేసులు పెట్టలేదు... జిల్లాలో మహానాడు జరుగుతుంటే కొన్ని ఛానల్స్ ని ఆపేయలేదా..? తెలుగు దేశం పార్టీ లో చాలా మంది మహిళలని అగౌరవ పరుస్తూ మాట్లాడారు వారి పైన చర్యలు ఉండవన్నారు. రాష్టం లో మహిళలకి రక్షణ ఉందా..? మహిళలు బయటకి రావాలంటే భయభ్రాంతులకి గురవుతున్నారు. రాష్టం లో మహిళలపై హత్యాచారం జరిగితే స్పందిస్తున్నారా...? పోలీస్ వ్యవస్థ వైసీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టేందుకే వుంది. మహిళలకి న్యాయం చేసేందుకు కాదన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మహమ్మద్ షఫీ, శ్రీరంజన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి శివప్రసాద్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తోటా కృష్ణ, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి జాఫుల్లా, సుభాన్,నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు కంచుపాటి బాబు, తదితరులు ఉన్నారు.

# తక్కిన వారికైనా వివేకం వద్దా?



కాంగ్రెస్, ప్రజాస్వామిక సంప్రదాయాలు గల పార్టీ అయినప్పుడు, ముఖ్యమంత్రికి వివేకం లేకున్నా తక్కినవారికైనా ఉండనక్కరలేదా? తక్కిన అందరికీ కాకపోయినా కొందరికైనా? కొందరు మంత్రులు, కొందరు పార్టీ నాయకులకు? వీరందరికి మించి ఢిల్లీ పెద్దలకు? ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీరు వల్ల ప్రభుత్వ పాలన భ్రష్ఠమవుతూ, కాంగ్రెస్ ప్రతిష్ఠ నానాటికి అడుగంటుతుండగా వీరంతా ఏమి చేస్తున్నట్టు? పరిస్థితులు ఇదేవిధంగా కొనసాగితే, ఆ ముఖ్యమంత్రి అనే అతిథి పాత్రధారుని మాట ఎట్లున్నా చివరికి పార్టీతో పాటు తమ పడవ కూడా మునుగుతుందనే ప్రమాదాన్ని గ్రహించలేని వారా వీరంతా? గత ఏడాదిన్నరగా రేవంత్‌రెడ్డి పరిపాలన, వ్యక్తిగత వ్యవహారణ ఏ విధంగా ఉన్నాయో రాష్ట్ర ప్రజలతో పాటు కాంగ్రెస్ వాదులు, పార్టీ అధిష్ఠానం గమనిస్తున్న విషయమే. వారు గమనిస్తున్నారనేందుకు అనేక సూచనలు కనిపిస్తున్నాయి కూడా. మంత్రులు ఆయనతో క్యాబినెట్‌లోనే విభేదించటం, బయట తమ వారి మధ్య విమర్శించటం, ఎమ్మెల్యేలు తలలు పట్టుకోవటం, కార్యకర్తలూ పార్టీ అభిమానులైతే నిట్టూర్పులూ, ప్రజల వద్ద తాము సైతం వాపోవటం వంటివి ఈ సరికి సాధారణ దృశ్యాలైపోయాయి. రేవంత్‌రెడ్డి వంటి స్వభావం గలవారు, అధికారాన్ని ఆశ్రయించి లాభపడటం తప్ప పార్టీతో ఎటువంటి అనుబంధం లేనివర్గాలు మాత్రం ఆయన కోసం గొంతులు చింపుకొని చిందులు వేయటం కనిపిస్తున్నది. ఇక ఢిల్లీ నాయకత్వం విషయానికి వస్తే, పార్టీకి రేవంత్‌రెడ్డి ఒక గుదిబండగా మారారన్నది వారికి అర్థమైందని చెప్పేందుకు రెండే రెండు దృష్టాంతాలు మాత్రం చెప్తే సరిపోతుంది. ఒకటి, పార్టీకి మకుటం లేని మహారాజైన రాహుల్‌గాంధీ తనకు ఎన్నిసార్లు ఢిల్లీకి తిరిగినా కనీసం అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవటం. ఆ స్థితి, లేదా దుస్థితి కూడా అంతకుముందు కూడా ఉండగా, ఇటీవల ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను ఆయన కుటుంబంతో సహా ఆహ్వానించి, తెలంగాణ భవన్‌లో చెమటలు కక్కుతూ ఎదురుచూస్తుండిన ముఖ్యమంత్రికి ఆహ్వాన తిరస్కార సత్కారం చేయటం పుండు మీద కారం చల్లినట్టు చేసింది. ఆయనకు గల గౌరవం, స్థానం ఎటువంటివో ప్రజలకు సరేసరి కాగా, కాంగ్రెస్‌లో ఆబాలగోపాలానికి ఇన్నాళ్లలో మరెప్పుడూ లేనంతగా కొట్టవచ్చినట్టు అర్థమైంది. ఇప్పుడు మంత్రివర్గ విస్తరణలోనూ తన మాట చెల్లలేదు. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో లిస్టెడ్ కంపెనీల స్టాక్ సూచీల ఎగుడు దిగుడులు మనకు రోజువారీగా రిపోర్టు అయినట్టు, నాయకుల స్టాక్ సూచీలు తెలిసే పద్ధతి లేదుగానీ, ఉండి ఉంటే ఆ రోజున రేవంత్ రెడ్డి సూచీ ఎంత పతనమైందో తెలిసేది. పాశ్చాత్య దేశాలలో 'ప్యూ' (పీఈడబ్ల్యూ) వంటి ప్రజాభిప్రాయ సేకరణ సంస్థలు ప్రతి ముఖ్యమైన అంశంపై, పరిణామంపై ఎప్పటికప్పుడు సేకరణలు జరిపి ఫలితాలను ప్రకటిస్తుంటాయి. భారతదేశంలో రకరకాల సంస్థలు అనేకం ఉన్నాయి. ఎన్నికలతో సంబంధం గలవి కూడా ఉన్నాయి. కానీ, ఎందువల్లనో 'ప్యూ' తరహావి లేవు. ఉండినట్టయితే, రేవంత్ రెడ్డి స్టాక్ ఆ రోజున ఎంత పతనమైందో తెలిసేది. అయితే, రేవంత్ రెడ్డి స్వభావరీత్యా చాలా కక్ష మనిషి. కనుక, తనకు ఇంతగా పరాభవిస్తున్నందుకు రాహుల్‌గాంధీ పేరును ఏ 'రెడ్‌బుక్'లోనో ఇప్పటికే రాసిపెట్టి ఉంటారు. భవిష్యత్తులో తాను బీజేపీలో గాని చేరితే అప్పుడు కక్ష తీర్చుకోవచ్చునని. ఇదంతా అట్లుంచితే, పైన చెప్పుకొన్నట్టు రేవంత్ రెడ్డి వల్ల కలుగుతున్న నష్టాలు తెలిసినందువల్లనే ఆయనపై నిఘా కోసమో, నియంత్రణ కోసమో తెలియదు గాని, పార్టీ పర్యవేక్షకురాలిగా రాహుల్‌గాంధీ ఆ మధ్య మీనాక్షి నటరాజన్‌ను నియమించారు. అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవటం ఒకటి కాగా, ఆమె నియామకం రెండవ సూచన అయింది. రేవంత్ రెడ్డి పట్ల మంత్రివర్గంలో, పార్టీలో ప్రతికూలత అప్పటికే పెరుగుతున్నందున మీనాక్షి రాకను అందరూ రహస్యంగా ఆహ్వానించారు. కానీ, ఆమె ప్రభావం రేవంత్‌రెడ్డిపై ఏమీ ఉండటం లేదని త్వరలోనే తేలిపోయింది. మంచో చెడో గానీ ఆయన వ్యక్తిత్వం బలమైనదని అంగీకరించక తప్పదు. అసాంఘిక శక్తుల వ్యక్తిత్వాలు ఎప్పుడైనా బలమైనవే అయినట్టు, రేవంత్‌రెడ్డి వంటి నేపథ్యం గల రాజకీయ నాయకులలోనూ అటువంటి బలం కనిపిస్తుంటుంది. తమ వల్ల ప్రభుత్వానికి, పార్టీకి, ప్రజలకు ఎన్ని నష్టాలు జరిగినా, ఎన్ని విమర్శలు వచ్చినా, రేవంత్‌రెడ్డి వంటివారు తమను తాము మార్చుకోకపోవటం, లేదా మార్చుకోలేకపోవటం అటువంటి వ్యక్తిత్వాలకు గల బలంలోని బలహీనత. ఇక్కడ అర్థం కావలసిన విషయాలు రెండున్నాయి. అటువంటి బలం కాంగ్రెస్ పార్టీకి ఒక ప్రత్యేక పరిస్థితిలో అవసరమైంది. తెలంగాణలో పార్టీ వరుసగా రెండు సార్లు అధికారంలోకి రాలేకపోయిన సమయంలో, రాష్ట్రంలోని కాంగ్రెస్ నాయకులలో ఒక దాదా వలె మాట్లాడి ప్రవర్తించి అధికారం ఆశ కల్పించగల వారు ఎవరూ కనిపించలేదు అధిష్ఠానానికి. హిమాచల్, కర్ణాటక తర్వాత ఇంకొక రాష్ట్రంలోనైనా అధికారం రాకపోతే పరువు నిలిచేటట్టు లేదు. అందుకోసం 'ఎటువంటి' వాడైనా సరేననుకున్నారు. అట్లా అనుకోవటానికి, రేవంత్ రెడ్డి తరహా 'బలా'నికి సరిపోయింది. అందుకు అలవిగాని హామీలను హిమాచల్, కర్ణాటక తరహాలో తోడు చేసుకున్నారు. అంతవరకు అంతా బాగున్నది. లక్ష్యం నెరవేరింది. ఆ తర్వాత రేవంత్‌రెడ్డి పరిపాలన, వ్యక్తిగత వ్యవహరణ సవ్యంగా ఉండినట్టయితే ఎవరికీ ఏ సమస్య ఉండకపోయేది. స్వయంగా ముఖ్యమంత్రికి సంబంధించి క్యాబినెట్ నియామకాలు గాని, పార్టీ పర్యవేక్షకుల నియామకం గాని, రాహుల్‌తో అపాయింట్‌మెంట్ గాని, మరొకటి గాని. కానీ, పైన చెప్పుకొన్నట్టు, రేవంత్ 'బలం'లోని రెండవ కోణం ఆయన తన నాయకత్వ శక్తితో పార్టీని గెలిపించి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి ముందుకురావటం మొదలైంది. అట్లా వచ్చి వచ్చి అందరికీ గుదిబండ కాసాగింది. రెండవ కోణం రుణాంశ అయినందున మొదటి కోణపు ధనాంశను నెగేట్ చేసి శూన్యస్థితికి నెట్టివేసింది. ఆ విధంగా రేవంత్ రెడ్డి నాయకత్వానికి సంబంధించి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు తిరిగేసరికి పరిపాలన, కాంగ్రెస్ పార్టీ, తన వ్యక్తిగత ప్రతిష్ఠ, ప్రజాభిప్రాయం, ఢిల్లీ నాయకత్వ అంచనాలు అన్నీ శూన్యంలో స్థిరపడిపోయాయి. ఒకవేళ ఆయన తన అనుభవ శూన్యత వల్ల కలుగుతున్న లోపాలను గ్రహించి క్రమంగా సరిదిద్దుకున్నట్టయితే ప్రస్తుత పరిస్థితి రాకపోయేది. కానీ ఆయన దిద్దుబాటుకు బదులు మరింత రెచ్చిపోయారు. పైన చెప్పుకొన్న తరహాలో ఆయన వంటి వ్య క్తిత్వం గలవారు సర్వసాధారణంగా అనుభవాల ను బట్టి దిద్దుబాటు చేసుకునే బదులు మరింత రెచ్చిపోతుంటారు. తమ 'బలా'నికి అదే నిదర్శనమని నమ్ముతారు. మానసికతలు, వ్యక్తిత్వాల రీ త్యా ఇటువంటి వారు ఒక తరగతి. వారు ఒక వయసు తర్వాత మారటం చాలా అరుదు. రేవం త్ ఇక మారడని కాంగ్రెస్ వారే అంటున్నారు. అందువల్ల, నిర్ణయించుకోవలసింది వారి ఉనికికి బాధ్యులైనవారు. మరొక విధంగా చెప్పాలంటే వారిని భరించేవారు. ప్రజలను ఎక్కడ కదిలించినా ఒక్క రోజు కూడా భరించలేమని అంటున్నారు. ఇంకా మూడేండ్లు భరించాలా అని బాధపడుతున్నారు. నిర్ణయం అంతవరకు వారి చేతుల్లో లేదు. కానీ, పార్టీ చేతిలో ఉంది. ఉద్దేశం తనను తప్పించాలని కాదు. కానీ, సరిదిద్దాలని. ఆయన తనను తాను సరిదిద్దుకోనప్పుడు, కనీసం అటువంటి ఆలోచనైనా ఉన్నట్టు కనిపించనప్పుడు, ఆ బాధ్యతను పార్టీ తీసుకోక తప్పదు. పార్టీ అనే మాటలోకి మంత్రివర్గ సభ్యులు, పీసీసీ, సీనియర్ నాయకులు, ఇతర నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానుల నుంచి అంతిమంగా ఏఐసీసీ నాయకత్వం వరకు వస్తారు. వివేకం రేవంత్‌రెడ్డికి లేకపోయినా, పార్టీ శ్రేయస్సు దృష్ట్యా తక్కినవారికైనా ఉండాలి. కానీ, కనిపిస్తున్నదేమంటే, పైన అన్నట్టు కొందరు రేవంత్‌రెడ్డి వల్ల, పార్టీ అధికారంలో ఉండటం వల్ల కలిగే రకరకాల ప్రయోజనాలు పొందటం కోసమని అసలేమీ మాట్లాడటం లేదు, లేదా తనకు మద్దతుగా గొంతులు చించుకొని చిందులు వేస్తున్నారు. కొందరు రేవంత్‌రెడ్డి ఎంత అప్రతిష్టపాలై తొందరగా పోతే తమకంత అవకాశాలు వస్తాయనుకుంటున్నారు. కొందరు జనాంతికంగా మాట్లాడుకోవడం తప్ప మౌనం వహిస్తున్నారు. ఢిల్లీ నాయకులేమో ఈయన వల్ల కలిగే ప్రయోజనాల కారణంగా సగం సగం మాట్లాడటం, తమ నిరసనను సగం సగం చూపడం తప్ప, విషయం చేయి దాటకుండా ఉండేందుకు, చివరికి పుట్టి మునగకుండా జాగ్రత్త పడటానికి చేయవలసిందేమిటో చేయడం లేదు. సాధారణ ప్రజల్లో అనేకులు మాత్రం, రేవంత్‌రెడ్డి ఇట్లాగే ఉండాలని, మళ్లీ ఎన్నికల దాకా పాలించాలని, అట్లయితేనే తను, కాంగ్రెస్ పార్టీ కూడా చిత్తు చిత్తుగా ఓడటం ఖాయమవుతుందని కోరుకుంటున్నారు. మరొక స్థాయిలో ఆలోచిస్తే, 140 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీలో నాయకులను, ముఖ్యమంత్రులను, చివరికి ప్రధానమంత్రులను, ఏఐసీసీ అధ్యక్షులను కూడా విమర్శలతో, అవసరమైన చర్యలతో క్రమశిక్షణలో పెట్టిన గొప్ప సంప్రదాయం ఉంది. ఇందిరాగాంధీ కాలం నుంచి అది జాతీయ స్థాయిలో భంగపడింది. ఆ తర్వాత పార్టీ బలహీనపడి అధికారాన్ని కోల్పోతూ, చీలుతూ కొత్త దశ ఆరంభమైంది. రాష్ట్రాల్లో పార్టీని గెలిపించగలవారి మాటకు దాదాపు ఎదురులేకుండా పోయింది. నిధుల సేకరణకు కూడా వారే ఆధారం కావడంతో వారు మరింత బలవంతులయ్యారు. ఇవే అనుపాతాల్లో కేంద్ర నాయకత్వాలు బలహీనపడసాగాయి. రేవంత్‌రెడ్డి వంటి వారిని అనీ అనలేని పరిస్థితి ఎదురుకావడం వెనుక ఈ పరిస్థితులన్నీ ఉన్నాయి. అవెట్లున్నా అంతిమ విశ్లేషణలో వివే కం లేని తనం వివేకం లేకపోవడమే. కాంగ్రెస్ స్లో మోషన్ ఆత్మహత్యకు అదీ ఒక కారణం.

## ఘనంగా ఆంధ్రజ్యోతి జర్నలిస్టు జన్మదిన వేడుకలు



ఆత్మకూరు (కదిలించే వార్త) జున్ 10:పాత్రికేయ వృత్తిలో ఎన్నో అవరోధాలను అధిగమిస్తూ ముందుకు సాగుతున్న హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలానికి చెందిన ఆంధ్రజ్యోతి సీనియర్ జర్నలిస్ట్ పొగాకుల ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు మండలంలోని పలువురు జర్నలిస్టులు తన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుక సందర్భంగా కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించారు. మిత్రుడు ప్రభాకర్ గౌడ్ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాం అని తెలిపారు. తన జన్మదిన వేడుకలు నిర్వహించిన జర్నలిస్టు మిత్రులకు ప్రభాకర్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు.

## ఖర్చులు అధికమై...సాగు భారమై!

కేంద్ర ప్రభుత్వం ఖరీఫ్ కాలానికి మద్దతు ధరలు ప్రకటించింది. క్వింటాల్ వరి రూ.2,369గా నిర్ణయించింది. క్రితంసారి కంటే ఇది 69 రూపాయలు ఎక్కువ. అయితే, స్థానికంగా సాగు ఖర్చులు విపరీతంగా ఉంటున్నాయని, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర సరిపోదని తెలుగు రాష్ట్రాల అన్నదాతలు వాపోతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఖరీఫ్ కాలానికి మద్దతు ధరలు ప్రకటించింది. క్వింటాల్ వరి రూ.2,369గా నిర్ణయించింది. క్రితంసారి కంటే ఇది 69 రూపాయలు ఎక్కువ. అయితే, స్థానికంగా సాగు ఖర్చులు విపరీతంగా ఉంటున్నాయని, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర సరిపోదని తెలుగు రాష్ట్రాల అన్నదాతలు వాపోతున్నారు. ఎక్కడికక్కడ సాగు వ్యయాన్ని లెక్కగట్టి, రాష్ట్రాల వారీగా మద్దతు ధరలను ప్రకటించడమే ఈ సమస్యకు సరైన పరిష్కారం. పలు రాష్ట్రాల్లో వరి సాగుకయ్యే ఖర్చులకూ, ప్రభుత్వం ప్రకటిస్తున్న మద్దతు ధరకూ పొంతన ఉండటంలేదు. దాంతో చాలామంది అన్నదాతలు నష్టపోవాల్సి వస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో 2024-25లో క్వింటాలు వరి పండించడానికి సుమారు రూ.2,200 ఖర్చు తేలింది. ఎరువులు, పురుగుల మందులు, కూలీల ఖర్చులు ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయాయి. కాబట్టి, ప్రభుత్వం ఖరీఫ్ కాలానికి ప్రకటించిన మద్దతు ధర(రూ.2,369) ఏమాత్రం సరిపోదని, దాన్ని కనీసం రూ.2,700గా నిర్ణయించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. దేశంలోని మొత్తం నికర సాగు విస్తీర్ణం 44.5కోట్ల ఎకరాలు. ఇదంతా 127 వాతావరణ మండలాల్లో విస్తరించి ఉంది. పైగా నేలల స్వభావం, సాగు ఖర్చులు, ఉత్పాదకత అంతటా ఒకే రకంగా లేవు. అలాంటప్పుడు పంటలకు ఒకే మద్దతు ధరను వర్తింపజేయడం ఎంతవరకు సబబు? నిజానికి వ్యవసాయమనేది రాష్ట్రాల పరిధిలోని అంశం. వాతావరణం, నేల స్వభావాన్ని బట్టి సాగు ఖర్చు మారిపోతుంటుంది. 2021-22లో ఎకరం విస్తీర్ణంలో వరి సాగుకు అయిన ఖర్చు బిహార్‌లో రూ.21,988 అయితే, తెలంగాణలో అది రూ.45,857గా లెక్క తేలింది. కానీ, ఈ రెండు రాష్ట్రాల రైతులకూ మద్దతు ధర మాత్రం ఒక్కటే!

పాత ధరలతో లెక్కలు

క్వింటాల్ వరి పండించడానికి 2017-18లో ఆంధ్రప్రదేశ్‌లో రూ.1,596, తెలంగాణలో రూ.1,456, బిహార్‌లో రూ.1,270 చొప్పున ఖర్చయింది. కానీ, ఆ ఏడాది మద్దతు ధరను మాత్రం రూ.1,550గా ప్రకటించారు. దానివల్ల ఏపీ రైతులు ఎకరానికి రూ.1,074 చొప్పున నష్టపోయారు. బిహార్ రైతులు మాత్రం రూ.3,521 చొప్పున లాభపడ్డారు. ఆశ్చర్యకరమైన విషయమేమంటే- అదే కాలంలో

# ప్రయాణికులకు అలర్ట్ ఆరు ప్రధాన నగరాలకు విమానాలు రద్దు




భద్రతా కారణాల దృష్ట్యా ఎయిర్ ఇండియా మే 13, 2025న జమ్మూ, అమృత్‌సర్, చండీగఢ్, లేహ్, శ్రీనగర్, రాజ్‌కోట్‌లకు వెళ్లే అన్ని విమానాలను రద్దు చేసింది. ఇటీవలి పరిణామాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. భారతదేశం-పాకిస్తాన్ ఉద్రిక్తతల తర్వాత ఈ విమానాశ్రయాలన్నీ ఇటీవల తిరిగి ప్రారంభమయ్యాయి. పాకిస్తాన్‌తో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో, భారత విమానయాన సంస్థలు ప్రయాణీకులకు కీలక సూచనలు జారీ చేశాయి. భద్రతా కారణాల రీత్యా పలు విమానాలు రద్దు చేస్తున్నట్లు తెలిపింది. అలాగే, ప్రయాణీకులు చెక్ ఇన్ కోసం మూడు గంటలు ముందుగానే ఎయిర్ పోర్ట్‌కు చేరుకోవాలని ఎయిర్ ఇండియా ట్రావెల్ అడ్వైజరీ జారీ చేసింది. భారత్ పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నందున, దేశవ్యాప్తంగా విమానాశ్రయాలలో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈ నేపథ్యంలో 75 నిముషాల ముందే చెక్ ఇన్ క్లోజ్ అవుతుందని ఎయిర్ ఇండియా తెలిపింది. ప్రయాణీకులు భద్రతా తనిఖీలు చెక్ ఇన్ ఫార్మాలిటీస్ పూర్తి చేసుకోవడానికి సమయానికి ముందే తమ తమ విమానాశ్రయాలకు చేరుకోవాలని ఎయిర్ ఇండియా, ఇండిగోతో పాటు స్పైస్‌జెట్ విజ్ఞప్తి చేశాయి. మే 13న జమ్మూ, అమృత్‌సర్, చండీగఢ్, లేహ్, శ్రీనగర్, రాజ్‌కోట్‌లకు బయలుదేరే విమానాలను ఎయిర్ ఇండియా రద్దు చేసింది. సోమవారం రాత్రి 11:38 గంటలకు సోషల్ మీడియా పోస్ట్‌లో ఎయిర్ ఇండియా కంపెనీ ఒక ప్రకటనలో, కొత్త పరిణామాల దృష్ట్యా, ప్రయాణికుల భద్రతను అత్యంత ప్రాధాన్యతగా పరిగణిస్తున్నామన్నారు. జమ్మూ, అమృత్‌సర్, చండీగఢ్, లేహ్, శ్రీనగర్, రాజ్‌కోట్‌లకు బయలుదేరే విమానాలను మే 13, 2025న రద్దు చేసినట్లు తెలిపింది. తమ బృందం పరిస్థితిని చురుగ్గా పర్యవేక్షిస్తోందని ఎయిర్‌లైన్ తెలిపింది. భారత్-పాకిస్తాన్ మధ్య సైనిక వివాదం నేపథ్యంలో తాత్కాలికంగా మూసివేసిన తర్వాత సోమవారం పౌర విమానాల కోసం తిరిగి తెరిచిన విమానాశ్రయాలలో ఈ ఆరు విమానాశ్రయాలు ఉన్నాయి. అమృత్‌సర్‌లో ముందుజాగ్రత్త బ్లాక్‌అవుట్ చర్యలు అమలు చేసిన తర్వాత సోమవారం సాయంత్రం అమృత్‌సర్‌కు వెళ్లే ఇండిగో విమానం దేశ రాజధానికి తిరిగి వచ్చిందని వర్గాలు తెలిపాయి.

# ఒక మొబైల్ నంబర్‌కు ఎన్ని ఆధార్

## కార్డులను లింక్ చేయవచ్చు




మొబైల్ నంబర్‌ను ఆధార్‌కు లింక్ చేయడం తప్పనిసరి. ఆధార్ సంబంధిత సేవలను పూర్తి చేయడంలో ఆధార్ కార్డును మరెవర ఉపయోగించకుండా నిరోధించడంలో మొబైల్ నంబర్ ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఈ పరిస్థితిలో ఒక మొబైల్ నంబర్‌కు ఒక ఆధార్ కార్డును మాత్రమే.. భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ భారతదేశంలోని పౌరులకు ఆధార్ కార్డులను జారీ చేస్తుంది. ఈ ఆధార్ కార్డులో 12 అంకెల సంఖ్యలు ఉన్నాయి. ఆధార్ కార్డులో 12 అంకెల సంఖ్య మాత్రమే కాకుండా పేరు, చిరునామా, వయస్సు, లింగం, వేలిముద్రలు, ఐరిస్ వంటి ముఖ్యమైన వివరాలు కూడా ఉంటాయి. ఈ ఆధార్ కార్డు ఒక వ్యక్తి భారతీయ పౌరుడని నిర్ధారిస్తుంది. దీని కారణంగా భారతదేశంలో ఆధార్ కార్డును వివిధ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తారు.

**ఆధార్ కార్డుకు మొబైల్ నంబర్‌ను లింక్ చేయడం ఎందుకు అవసరం?**

మొబైల్ నంబర్‌ను ఆధార్‌కు లింక్ చేయడం తప్పనిసరి. ఆధార్ సంబంధిత సేవలను పూర్తి చేయడంలో ఆధార్ కార్డును మరెవరూ ఉపయోగించకుండా నిరోధించడంలో మొబైల్ నంబర్ ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఈ పరిస్థితిలో ఒక మొబైల్ నంబర్‌కు ఒక ఆధార్ కార్డును మాత్రమే లింక్ చేయడం సాధ్యమేనా అని చాలా మంది ఆలోచిస్తున్నారు. ఈ సందర్భంలో ఒక మొబైల్ నంబర్‌కు ఒక ఆధార్ కార్డును మాత్రమే లింక్ చేయవచ్చా? లేదా ఒకే మొబైల్ నంబర్‌కు ఒకటి కంటే ఎక్కువ ఆధార్ కార్డులను లింక్ చేయవచ్చా? అనే సందేహం చాలా మందిలో ఉంటుంది. ఇప్పుడు దాని గుర్తించి తెలుసుకుందాం.

**ఒక మొబైల్ నంబర్‌కు ఒక ఆధార్ కార్డును మాత్రమే లింక్ చేయవచ్చా?**

భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ నిబంధనల ప్రకారం.. ఒక మొబైల్ నంబర్‌కు బహుళ ఆధార్ కార్డులను లింక్ చేయడానికి అనుమతి ఉంది. కానీ దానిపై కొన్ని పరిమితులు ఉన్నాయి. ఒకే కుటుంబ సభ్యులు తమ ఆధార్ కార్డులను ఒకే మొబైల్ నంబర్‌కు లింక్ చేసుకోవచ్చు. ఉదాహరణకు, పిల్లలు తమ ఆధార్ కార్డులను వారి తండ్రి లేదా తల్లి మొబైల్ నంబర్‌కు లింక్ చేయవచ్చు. అదేవిధంగా కుటుంబ సభ్యులు ఏ కుటుంబ సభ్యుడి ఆధార్ కార్డులను ఏ మొబైల్ నంబర్‌కైనా లింక్ చేయవచ్చు. కుటుంబ సభ్యులు కాని స్నేహితులు సహా ఎవరి ఆధార్ కార్డులను మొబైల్ నంబర్‌కు లింక్ చేయడానికి అనుమతి లేదు.

# ఫ్లైఓవర్ ఓవర్ బ్రిడ్జి ఈ రెండింటి మధ్య తేడా ఏమిటి



ఫ్లైఓవర్ అనేది రోడ్లు లేదా రైల్వే లైన్లపై నిర్మించే ఒక రకమైన వంతెన. దీని ప్రధాన ఉద్దేశ్యం ట్రాఫిక్‌ను ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి ఎటువంటి అడ్డంకులు లేకుండా వెళ్లడం. ఒక రద్దీగా ఉండే కూడలి వద్ద చాలా.. మీరు కూడా రోజూ రోడ్లపై ప్రయాణిస్తుంటే ఫ్లైఓవర్, ఓవర్ బ్రిడ్జి వంటి పదాలను చాలాసార్లు విని ఉంటారు. చాలా సార్లు మనం ఈ రెండు పదాలను ఒకేలా భావిస్తాము. అలాగే తేడా తెలియకుండానే వాటిని ఉపయోగిస్తాము. కానీ ఫ్లైఓవర్, ఓవర్ బ్రిడ్జి రెండు వేర్వేరు విషయాలు, అవి కూడా వేర్వేరు అవసరాలకు అనుగుణంగా నిర్మిస్తారని మీకు తెలుసా? ఈ రెండింటి మధ్య అసలు తేడా ఏమిటి? అవి ఎక్కడ ఉపయోగిస్తారో తెలుసుకుందాం.

**ఫ్లైఓవర్ అంటే ఏమిటి?**

ఫ్లైఓవర్ అనేది రోడ్లు లేదా రైల్వే లైన్లపై నిర్మించే ఒక రకమైన వంతెన. దీని ప్రధాన ఉద్దేశ్యం ట్రాఫిక్‌ను ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి ఎటువంటి అడ్డంకులు లేకుండా వెళ్లడం. ఒక రద్దీగా ఉండే కూడలి వద్ద చాలా వాహనాలు వస్తూ పోతూ ఉంటాయి. ఒక ఫ్లైఓవర్ నిర్మిస్తే కొన్ని వాహనాలు కింద ఉన్న రోడ్డుపై నడుస్తూనే ఉంటాయి. కొన్ని వాహనాలు ఫ్లైఓవర్ మీదుగా వెళతాయి. దీనివల్ల కూడలి వద్ద ట్రాఫిక్ జామ్ సమస్య చాలా వరకు తగ్గుతుంది. ఫ్లైఓవర్లు సాధారణంగా సుదూర ట్రాఫిక్ కోసం నిర్మిస్తారు. అలాగే నగరాల్లో లేదా శివార్లలో ఉండవచ్చు. వాహనాలు త్వరగా, సురక్షితంగా వెళ్ళగలిగే విధంగా వీటిని రూపొందించారు.

**ఓవర్ బ్రిడ్జి అంటే ఏమిటి?**

ఓవర్ బ్రిడ్జి కూడా ఒక రకమైన వంతెన. కానీ దాని ప్రధాన విధి రోడ్డు లేదా రైల్వే లైన్ మీదుగా పాదచారులకు లేదా తక్కువ వేగంతో ప్రయాణించే వాహనాలకు మార్గాన్ని అందించడం. రైల్వే స్టేషన్ల దగ్గర పాదచారుల కోసం నిర్మించిన వంతెనలను మీరు తరచుగా చూసి ఉండవచ్చు. అవి ఓవర్ బ్రిడ్జిలు. భద్రతను నిర్ధారించడమే ఓవర్ బ్రిడ్జి ఉద్దేశ్యం. ఇది రద్దీగా ఉండే రోడ్లు లేదా ప్రమాదకరమైన రైల్వే లైన్లను దాటడానికి సురక్షితమైన ప్రత్యామ్నాయాన్ని అందిస్తుంది. ఓవర్‌బ్రిడ్జిలు సాధారణంగా ఫ్లైఓవర్‌ల కంటే చిన్నవిగా ఉంటాయి. పాదచారులు, సైక్లిస్టులకు వసతి కల్పించడానికి రూపొందించారు.

**గందరగోళం ఎందుకు వస్తుంది?**

గందరగోళానికి అతి పెద్ద కారణం ఏమిటంటే రెండూ భూమి నుండి ఎత్తులో నిర్మించి ఉంటాయి. అలాగే పైనుండి దాదాపు ఒకేలా కనిపిస్తాయి. కానీ మనం వాటి ఉపయోగం, నిర్మాణ స్థలాన్ని చూసినప్పుడు రెండింటికీ వేర్వేరు అవసరాలు, వేర్వేరు విధులు ఉన్నాయని స్పష్టమవుతుంది.

**నేటి స్మార్ట్ సిటీలలో రెండూ ముఖ్యమైన పాత్ర:**

దేశంలో పెరుగుతున్న జనాభా, ట్రాఫిక్ దృష్ట్యా, ప్రభుత్వం ప్రతి పెద్ద నగరంలో ఫ్లైఓవర్లు, ఓవర్ బ్రిడ్జిలను నిర్మిస్తోంది. దీనివల్ల ట్రాఫిక్ సమస్యలు తగ్గడమే కాకుండా సమయం కూడా ఆదా అవుతుంది. ఫ్లైఓవర్లు నగరాలకు వేగాన్ని పెంచుతుండగా, ఓవర్ బ్రిడ్జిలు రైల్వే గేట్లు, సాధారణ అడ్డంకులను దాటడానికి సురక్షితమైన మార్గాలను అందిస్తాయి.

# క్రమంగా దిగి వస్తున్న పసిడి వెండి ధరలు నేడు ప్రధాన నగరాల్లో ధరలు ఎలా ఉన్నాయంటే



అంతర్జాతీయ మార్కెట్ ప్రభావం దేశీయంగా పడుతుంది. డాలర్ మారకం ఆధారంగా పసిడి ధరలు ఉంటాయి. ఈ నేపథ్యంలో దేశీయంగా బంగారం ధరలు స్థిరంగా ఉండడం లేదు. అయితే ఇప్పుడిప్పుడే వాణిజ్య యుద్ధ భయాలు తగ్గడంతో అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు భారీగా దిగివస్తున్నాయి. దీంతో దేశీయంగా కూడా పసిడి ధర పరుగుకి కళ్ళెం పడింది. క్రమంగా దిగి వస్తుంది. ఇదే బాటలో వెండి కూడా పయనిస్తూ.. రోజు రోజుకీ దిగి వస్తుంది. ఈ నేపథ్యంలో మే 13 తేదీ మంగళవారం తెలుగు రాష్ట్రాలలోని ప్రధాన నగరాల్లో సహా దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.. అంతర్జాతీయ మార్కెట్ ప్రభావం దేశీయంగా పడుతుంది. డాలర్ మారకం ఆధారంగా పసిడి ధరలు ఉంటాయి. ఈ నేపథ్యంలో దేశీయంగా బంగారం ధరలు స్థిరంగా ఉండడం లేదు. అయితే ఇప్పుడిప్పుడే వాణిజ్య యుద్ధ భయాలు తగ్గడంతో అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు భారీగా దిగివస్తున్నాయి. దీంతో దేశీయంగా కూడా పసిడి ధర పరుగుకి కళ్ళెం పడింది. క్రమంగా దిగి వస్తుంది. ఇదే బాటలో వెండి కూడా పయనిస్తూ.. రోజు రోజుకీ దిగి వస్తుంది. ఈ నేపథ్యంలో మే 13 తేదీ మంగళవారం తెలుగు రాష్ట్రాలలోని ప్రధాన నగరాల్లో సహా దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.. ఈరోజు మంగళవారం మే 13 వ తేదీన తెలుగు రాష్ట్రాలలోని ప్రధాన నగరమైన హైదరాబాద్ లో ప్యూర్ గోల్డ్ అంటే 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.96,870లు గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 88,790లు గా కొనసాగుతోంది. అయితే ఇవే ధరలు తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన నగరాలైన రాజమండ్రి, విశాఖ పట్నం, విజయవాడ, పొద్దుటూరు, వరంగల్ ల్లో కూడా కొనసాగుతున్నాయి.

**దేశ వ్యాప్తంగా ప్రధాన నగరాల్లో పసిడి ధరలు**


చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 88790లు ఉండగా 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 9 6,870లు గా కొనసాగుతోంది. దేశ ఆర్ధిక రాజధాని ముంబయిలో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 88790లు ఉండగా 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 9 6,870లు గా కొనసాగుతోంది. దేశ రాజధాని న్యూఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 88 940లు ఉండగా 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 97,020లు గా కొనసాగుతోంది. కోల్ కతా లో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 88790లు ఉండగా 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 9 6,870లు గా కొనసాగుతోంది. బెంగళూరు లో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 88790లు ఉండగా 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 9 6,870లు గా కొనసాగుతోంది. కేరళ లో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 88790లు ఉండగా 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 9 6,870లు గా కొనసాగుతోంది.

**దేశ వ్యాప్తంగా వెండి ధరలు:**

బంగారం బాటలోనే పయనిస్తూ వెండి ధరలు కూడా దిగి వస్తున్నాయి. వరసగా కొన్ని రోజులుగా వెండి ధర నేల చూపు చూస్తూనే ఉంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ మార్కెట్ లో నిన్నటి తో పోలిస్తే ఈ రోజు కిలో వెండి ధర వంద రూపాయలు తగ్గింది. దీంతో ఈ రోజు కిలో వెండి ధర రూ. 1,08,900లు గా కొనసాగుతోంది.

# ఈ కార్లలో మరింత భద్రం ఈ చిన్న కార్లలో కూడా 5 భద్రతా ఫీచర్స్ అవేంటంటే






మారుతి సుజుకి ఇండియా ఇప్పుడు తన కార్లలో భద్రతపై దృష్టిని పెంచింది. ఇప్పుడు కంపెనీ ప్రతి చిన్న కారులో 5 ముఖ్యమైన భద్రతా లక్షణాలను అందించాలని ప్రకటించింది. ఇందులో మారుతి అరీనాలో అందుబాటులో ఉన్న వాగన్‌ఆర్, ఆల్టో కె10, సెలెరియో, ఈకో వంటి అన్ని కార్లు ఉన్నాయి.. ప్రతి కారులో 6 ఎయిర్‌బ్యాగ్‌లు: మారుతి సుజుకి ఇండియా సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఇప్పుడు దాని అన్ని చిన్న కార్లు 6 ఎయిర్‌బ్యాగ్‌లతో ప్రామాణికంగా వస్తాయని తెలిపింది. అంటే మీరు కారు బేస్ మోడల్‌ను కొనుగోలు చేసినా, మీకు ఖచ్చితంగా 6 ఎయిర్‌బ్యాగ్‌లు లభిస్తాయి. ఇది కారు భద్రతా లక్షణాలకు తాజా అదనంగా ఉంది. ప్రతి కారులో 6 ఎయిర్‌బ్యాగ్‌లు: మారుతి సుజుకి ఇండియా సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఇప్పుడు దాని అన్ని చిన్న కార్లు 6 ఎయిర్‌బ్యాగ్‌లతో ప్రామాణికంగా వస్తాయని తెలిపింది. అంటే మీరు కారు బేస్ మోడల్‌ను కొనుగోలు చేసినా, మీకు




ఖచ్చితంగా 6 ఎయిర్‌బ్యాగ్‌లు లభిస్తాయి. ఇది కారు భద్రతా లక్షణాలకు తాజా అదనంగా ఉంది.

1 / 5

తన కార్ల భద్రతకు సంబంధించి కంపెనీ తీసుకున్న ఈ చర్య దేశంలో కార్ల భద్రతకు సంబంధించి వినియోగదారులలో పెరుగుతున్న డిమాండ్, అవగాహనను చూపుతుంది. అదే సమయంలో మార్కెట్లో ఉండటానికి, కస్టమర్ల అవసరాలకు అనుగుణంగా మారడానికి కంపెనీ నిబద్ధతను కూడా ఇది సూచిస్తుంది. తన కార్ల భద్రతకు సంబంధించి కంపెనీ తీసుకున్న ఈ చర్య దేశంలో కార్ల భద్రతకు సంబంధించి వినియోగదారులలో పెరుగుతున్న డిమాండ్, అవగాహనను చూపుతుంది. అదే సమయంలో మార్కెట్లో ఉండటానికి, కస్టమర్ల అవసరాలకు అనుగుణంగా మారడానికి కంపెనీ నిబద్ధతను కూడా ఇది సూచిస్తుంది.

2 / 5

భారతదేశంలో హై-స్పీడ్ ఎక్స్‌ప్రెస్‌వేలు, హైవేలు వేగంగా నిర్మాణం అవుతున్నాయి. మారుతి సుజుకి ఇండియా సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సేల్స్ అండ్ మార్కెటింగ్) పార్థో బెనర్జీ అన్నారు. ఇంతకు ముందు ఎప్పుడూ లేనట్లుగా కారు లోపల మరిన్ని భద్రతా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఏర్పడుతుంది. అందువల్ల కంపెనీ ఇప్పుడు వ్యాగన్ ఆర్, ఆల్టో కె10, సెలెరియో, ఈకోలలో ఆరు ఎయిర్‌బ్యాగ్‌లను ప్రామాణికంగా అందించాలని నిర్ణయించింది. భారతదేశంలో హై-స్పీడ్ ఎక్స్‌ప్రెస్‌వేలు, హైవేలు వేగంగా నిర్మాణం అవుతున్నాయి. మారుతి సుజుకి ఇండియా సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సేల్స్ అండ్ మార్కెటింగ్) పార్థో బెనర్జీ అన్నారు. ఇంతకు ముందు ఎప్పుడూ లేనట్లుగా కారు లోపల మరిన్ని భద్రతా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఏర్పడుతుంది. అందువల్ల కంపెనీ ఇప్పుడు వ్యాగన్ ఆర్, ఆల్టో కె10, సెలెరియో, ఈకోలలో ఆరు ఎయిర్‌బ్యాగ్‌లను ప్రామాణికంగా అందించాలని నిర్ణయించింది.


3 / 5

ఆ కంపెనీ తన అరీనా నెట్‌వర్క్ ద్వారా వ్యాగన్ ఆర్, ఆల్టో కె10, సెలెరియో, ఈకో వంటి మోడళ్లను విక్రయిస్తుంది. నెక్సా నెట్‌వర్క్ ద్వారా ఇది బాలెనో, గ్రాండ్ విటారా, ఇన్విక్టో వంటి ప్రీమియం మోడళ్లను విక్రయిస్తుంది. నెక్సా బ్రాండ్ కింద విక్రయించే అనేక మోడళ్ల కార్లు ఇప్పటికే 6-ఎయిర్‌బ్యాగ్ సౌకర్యాన్ని కలిగి ఉన్నాయి ఆ కంపెనీ తన అరీనా నెట్‌వర్క్ ద్వారా వ్యాగన్ ఆర్, ఆల్టో కె10, సెలెరియో, ఈకో వంటి మోడళ్లను విక్రయిస్తుంది. నెక్సా నెట్‌వర్క్ ద్వారా ఇది బాలెనో, గ్రాండ్ విటారా, ఇన్విక్టో వంటి ప్రీమియం మోడళ్లను విక్రయిస్తుంది. నెక్సా బ్రాండ్ కింద విక్రయించే అనేక మోడళ్ల కార్లు ఇప్పటికే 6-ఎయిర్‌బ్యాగ్ సౌకర్యాన్ని కలిగి ఉన్నాయి

4 / 5

ఇప్పుడు ఈ 5 భద్రతా లక్షణాలు: 6 ఎయిర్‌బ్యాగ్‌ల జోడింపుతో ప్రజలు ఇప్పుడు మారుతి సుజుకి కార్లలో 5 ముఖ్యమైన భద్రతా ఫీచర్స్‌ను పొందుతారు. ఫీచర్లలో ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్ యాంటీ-లాక్ బ్రేకింగ్ సిస్టమ్ ఎలక్ట్రానిక్ బ్రేక్‌ఫోర్స్ డిస్ట్రిబ్యూషన్ హిల్ హోల్డ్ అసిస్ట్ ఉంటాయి. ఇది కాకుండా 3-పాయింట్ సీట్ బెల్ట్, సీట్ బెల్ట్ రిమైండర్ వంటి ఫీచర్లు కూడా మారుతి కార్లలో అందుబాటులో ఉన్నాయి. ఇప్పుడు ఈ 5 భద్రతా లక్షణాలు: 6 ఎయిర్‌బ్యాగ్‌ల జోడింపుతో ప్రజలు ఇప్పుడు మారుతి సుజుకి కార్లలో 5 ముఖ్యమైన భద్రతా ఫీచర్స్‌ను పొందుతారు. ఫీచర్లలో ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్ యాంటీ-లాక్ బ్రేకింగ్ సిస్టమ్ ఎలక్ట్రానిక్ బ్రేక్‌ఫోర్స్ డిస్ట్రిబ్యూషన్ (%జుదీణ%), హిల్ హోల్డ్ అసిస్ట్ ఉంటాయి. ఇది కాకుండా 3-పాయింట్ సీట్ బెల్ట్, సీట్ బెల్ట్ రిమైండర్ వంటి ఫీచర్లు కూడా మారుతి కార్లలో అందుబాటులో ఉన్నాయి.

# సేవల్లో అంతరాయం వినియోగదారుల ఇబ్బందులు




చెల్లింపులు విఫలమైన లేదా ఆలస్యమైనట్లు నివేదించే వినియోగదారుల నుండి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు ఫిర్యాదులతో నిండిపోయాయి. సర్వీస్ అంతరాయాలను పర్యవేక్షించే డౌన్‌డెటెక్టర్, అదే సమయంలో నివేదికలలో పెరుగుదలను నమోదు చేసింది. సాంకేతిక సమస్యలను పేర్కొంటూ ఒక సందేశాన్ని ప్రదర్శించింది.. వంటి ప్రధాన యాప్‌లలో చెల్లింపు సేవలు ఇప్పుడు పునరుద్ధరించారు. అయితే సోమవారం సాయంత్రం భారతదేశం అంతటా అంతరాయం ఏర్పడి వినియోగదారులు లావాదేవీలను పూర్తి చేయలేకపోయారు. ఇది ఒక నెలలోపు మూడవసారి ఇటువంటి అంతరాయం ఏర్పడింది. ఇది డిజిటల్ చెల్లింపుల విశ్వసనీయత గురించి కొత్త ఆందోళనలను రేకెత్తిస్తోంది. వంటి ప్రధాన యాప్‌లలో చెల్లింపు సేవలు ఇప్పుడు పునరుద్ధరించారు. అయితే సోమవారం సాయంత్రం భారతదేశం అంతటా అంతరాయం ఏర్పడి వినియోగదారులు లావాదేవీలను పూర్తి చేయలేకపోయారు. ఇది ఒక నెలలోపు మూడవసారి ఇటువంటి అంతరాయం ఏర్పడింది. ఇది డిజిటల్ చెల్లింపుల విశ్వసనీయత గురించి కొత్త ఆందోళనలను రేకెత్తిస్తోంది.

1 / 5


చెల్లింపులు విఫలమైన లేదా ఆలస్యమైనట్లు నివేదించే వినియోగదారుల నుండి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు ఫిర్యాదులతో నిండిపోయాయి. సర్వీస్ అంతరాయాలను పర్యవేక్షించే డౌన్‌డెటెక్టర్, అదే సమయంలో నివేదికలలో పెరుగుదలను నమోదు చేసింది. సాంకేతిక సమస్యలను పేర్కొంటూ ఒక సందేశాన్ని ప్రదర్శించింది. చెల్లింపులు విఫలమైన లేదా ఆలస్యమైనట్లు నివేదించే వినియోగదారుల నుండి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు ఫిర్యాదులతో నిండిపోయాయి. సర్వీస్ అంతరాయాలను పర్యవేక్షించే డౌన్‌డెటెక్టర్, అదే సమయంలో నివేదికలలో పెరుగుదలను నమోదు చేసింది. సాంకేతిక సమస్యలను పేర్కొంటూ ఒక సందేశాన్ని ప్రదర్శించింది.

2 / 5


అయితే వినియోగదారులు ఇలాంటి సమస్యలను ఎదుర్కొన్నారు. ఈ అంతరాయం చాలా మంది వ్యాపారులు, వినియోగదారులను పీక్ అవర్స్ సమయంలో ప్రభావితం చేసింది. దీని వలన విస్తృతమైన అసౌకర్యం ఏర్పడింది. అయితే వినియోగదారులు ఇలాంటి సమస్యలను ఎదుర్కొన్నారు. ఈ అంతరాయం చాలా మంది వ్యాపారులు, వినియోగదారులను పీక్ అవర్స్ సమయంలో ప్రభావితం చేసింది. దీని వలన విస్తృతమైన అసౌకర్యం ఏర్పడింది.

3 / 5

ఆ తర్వాత ఫోన్‌పే (గతంలో ట్విట్టర్)లో అంతరాయం ఏర్పడటానికి గల కారణాన్ని వివరిస్తూ ఒక ప్రకటన విడుదల చేసింది. "గత వారం వివాదం తీవ్రమవడంతో ఫోన్‌పేలో తాము తమ నెట్‌వర్క్




ఫైర్‌వాల్‌పై సైబర్ భద్రతా చర్యలను పెంచుతూ చురుకైన కసరత్తులను ప్రారంభించామని కంపెనీ తెలిపింది. ఈ సాయంత్రం, మా అన్ని సేవలలో మా ట్రాఫిక్‌లో 100 శాతం కొత్త డేటా సెంటర్ ద్వారా సేవలు అందిస్తున్నామని, దృష్టవశాత్తు సోమవారం సాయంత్రం ట్రాఫిక్ గరిష్ట స్థాయికి చేరుకోవడంతో నెట్‌వర్క్ సామర్థ్యం తగ్గుదల కనిపించిందని తెలిపింది. ఆ తర్వాత ఫోన్‌పే (గతంలో ట్విట్టర్)లో అంతరాయం ఏర్పడటానికి గల కారణాన్ని వివరిస్తూ ఒక ప్రకటన విడుదల చేసింది. "గత వారం వివాదం తీవ్రమవడంతో ఫోన్‌పేలో తాము తమ నెట్‌వర్క్ ఫైర్‌వాల్‌పై సైబర్ భద్రతా చర్యలను పెంచుతూ చురుకైన కసరత్తులను ప్రారంభించామని కంపెనీ తెలిపింది. ఈ సాయంత్రం, మా అన్ని సేవలలో మా ట్రాఫిక్‌లో 100 శాతం కొత్త డేటా సెంటర్ ద్వారా సేవలు అందిస్తున్నామని, దృష్టవశాత్తు సోమవారం సాయంత్రం ట్రాఫిక్ గరిష్ట స్థాయికి చేరుకోవడంతో నెట్‌వర్క్ సామర్థ్యం తగ్గుదల కనిపించిందని




తెలిపింది.

4 / 5

దీని కారణంగా లావాదేవీలు విఫలమయ్యాయి. దీని కోసం క్షమాపణలు కోరుతున్నామని తెలిపింది. ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా తమ వ్యవస్థలను మరింత బలోపేతం చేస్తామని తెలిపింది. కూడా తన సేవలు ఇప్పుడు సజావుగా నడుస్తున్నాయని ద్వారా ధృవీకరించింది. దీని కారణంగా లావాదేవీలు విఫలమయ్యాయి. దీని కోసం క్షమాపణలు కోరుతున్నామని తెలిపింది. ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా తమ వ్యవస్థలను మరింత బలోపేతం చేస్తామని తెలిపింది. కూడా తన సేవలు ఇప్పుడు సజావుగా నడుస్తున్నాయని ద్వారా ధృవీకరించింది.

# సినిమా చిత్రం

## ఇంట్రెస్టింగ్ గా 'కేరళ క్రైమ్ ఫైల్స్ -2' ట్రైలర్!




ఓటీటీ వేదిక ఆశ్చర్యపోయే కంటెంట్ తో అలరిస్తునంది. వెబ్ సిరీస్ లు...డాక్యుమెంటరీలతో హాలీవుడ్ సినిమాల్ని మించి తీస్తున్నారు. క్రైమ్ థ్రిల్లర్లు, సస్పెన్స్ థ్రిల్లర్ సిరీస్ లకు మంచి ఆదరణ దక్కుతుంది.

దీంతో ఈ తరహా కంటెంట్ కి నవతంరం మేకర్స్ ఆసక్తి చూపిస్తున్నారు. గత ఏడాది డిస్నీ హాట్ స్టార్ వేదికగా రిలీజ్ అయిన కేరళ క్రైమ్ ఫైల్స్ థ్రిల్లర్ ప్రియుల్ని ఓరేంజ్ లో అలరించింది. అహ్మద్ కబీర్ దర్శకత్వంలో రూపొందిన సిరీస్ ఆద్యంతం సరికొత్త అనుభూతిని పంచింది. అజు వర్గీస్, లాల్ , జిన్ షాన్, నివాస్ వాలిక్కును లాంటి నటులతో తమదైన నటనతో థ్రిల్లర్ ప్రియుల్ని అలరించారు. తాజాగా ఇప్పుడా సిరీస్ కు కొనసాగింపు గా - కేరళ క్రైమ్ ఫైల్స్ : ది సెర్చ్ ఫర్ సీపీవో అంబిలి రాజు 2 - సిద్దమైంది. ఈసారి మరో సరికొత్త క్రైమ్ కథాంశంతో రూపొందింది.

తాజాగా ఈ సిరీస్ ట్రైలర్ జియో హాట్ స్టార్ లో రిలీజ్ అయింది. తిరువనతపురం జిల్లాలో ఐదుగురు ఎస్ హెచ్ వోలు వేర్వేరు స్టేషన్లలో 12 మంది సివిల్ పోలీసులు ఈరోజు సస్పెండ్ అయ్యారంటూ ఆసక్తికరంగా ట్రైలర్ మొదలవుతుంది. ఆ పోలీసులు ఎందుకు సస్పెండ్ అయ్యారు? వారంతా ఎవరిని వెతుకు తున్నారు? చివరికి వారు దొరికారా? లేదా? అన్నది కథగా తెలుస్తుంది. ప్రపంచం అంతే సర్. క్రిమినల్స్ మంచిగా ఉండాలని మనం అనుకోకూడదు? అంటూ సంస్పెడ్ అయిన పోలీస్ చెప్పే డైలాగ్ ట్రైలర్ చివర్లో ఆకట్టుకుంటుంది.

మంచికి...చెడుకి జరుగుతోన్న సారాశంగా ట్రైలర్ హైలైట్ అవుతుంది. బీజీఎమ్ ఆసక్తికరంగా ఉంది. కొత్త సిరీస్ లో అదనంగా చాలా కొత్త పాత్రలు కనిపిస్తున్నాయి.

వాటిని ముడిపెట్టిన తీరు రక్తి కట్టిస్తుంది. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.

## 'రాజాసాబ్' టీజర్ డేట్ ఫిక్సయ్యిందా



ప్రభాస్ కథానాయకుడిగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'రాజాసాబ్' అప్ డేట్ విషయంలో ఎదురు చూసి చూసి అభిమానులు కూడా నీరసించిపోయారు. ఏప్రిల్ లో రిలీజ్ అవుతుందన్న చిత్రం రిలీజ్ కాకపో వడంతో? ఆ సినిమా గురించి మళ్లీ పెద్దగా డిస్కషన్ కూడా జరగలేదు. రిలీజ్ అయినప్పుడే చూసుకుందాం అన్న ధోరణిలో అభిమానులంతా సైలెంట్ అయిపోయారు. చివరికి సన్నివేశం రాజుగారు అన్నట్లు 'గేమ్ ఛేంజర్' రిలీజ్ అయినప్పుడే అవుతుందులే అన్నట్లు మారిపోయింది. అప్పటి నుంచి సినిమా గురించి సోషల్ మీడియాలో కథనాలకు ఫుల్ స్టాప్ పడింది. చివరికి ఈ చిత్రం ఈ ఏడాది కూడా రిలీజ్ కాదని వచ్చే ఏడాదే రిలీజ్ అంటూ కొత్త కథనాలు మొదలయ్యాయి. తాజాగా 'రాజాసాబ్' అభిమానులకు ఓ గుడ్ న్యూస్. ఈ సినిమా టీజర్ జూన్ 6న రిలీజ్ చేస్తున్నట్లు తెలిసింది. దీంతో టీజర్ ఎలా ఉండబోతుంది? అన్న ఆసక్తి అభిమానుల్లో మొదలవ్వడం ఖాయం.

మరి ఈ టీజర్ మారుతి ఎలా సిద్ధం చేస్తున్నాడు? అన్నది చూడాలి. ఈ చిత్రానికి సంబంధించి ఇప్పటికే ప్రభాస్ లుక్...కొన్ని గ్లింప్స్ రిలీజ్ అయ్యాయి. వాటికి మంచి రెస్పాన్స్ వచ్చింది. మారుతి కంటెంట్ పై వాటితోనే బజ్ తీసుకొచ్చాడు. కానీ సినిమా డిలే అయ్యే సరికి ఆ బజ్ కూడా తగ్గిపోతుంది. ఈ సినిమా షూటింగ్ పూర్తయిందా? లేదా? అన్నది కూడా సరైన క్లారిటీ లేదు. మేకర్స్ దీనిపై కూడా ఎలాంటి వివరణ ఇవ్వలేదు.

రిలీజ్ కు కారణం పోస్ట్ ప్రొడక్షన్ ఆలస్యమంటూ మరో కారణం కూడా తెరపైకి వస్తుంది. దీంతో ఏది నిజమో? ఏది అబద్ధమో అర్థం కానీ సన్నివేశం ఏర్ప డుతుం ది. మరి టీజర్ రిలీజ్ తో నైనా సినిమాకి సంబంధించి పూర్తి అప్డేట్ ఇస్తారా? అన్నది చూడాలి.

## జాకీచాన్-శింబు కాంబినేషన్ ఊహించారా?



ఇటీవలే ముంబై వచ్చిన జాకీ చాన్ బాలీవుడ్ లో పూర్తిస్థాయిలో ఓ సినిమా చేయాలని ఉందని ఓపెన్ అయిన సంగతి తెలిసిందే. అయితే ఛాన్స్ బాలీవుడ్ లో రాలేదు కానీ మాలీవుడ్ లో మాత్రం వచ్చినట్లు కనిపిస్తుంది. జాకీ చాన్ - శింబు హీరోలుగా మాలీవుడ్ లో ఓ చిత్రం తెరకెక్కనున్నట్లు తెలుస్తోంది.

దీనికి జ్యూడ్ అంథోనీ జోసెఫ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇందులో ఓ కీలక పాత్రలో కంప్లీట్ స్టార్ మోహన్ లాల్ పోషిస్తున్నట్లు సమాచారం. ఆ సంగతి పక్కన బెడితే అనూహ్యంగా ఈ కాంబినేషన్ తెరపైకి రావడం నెట్టింట సంచలనంగా మారింది. భారతీయ చిత్రాల్లో నటించాలని ఉందని జాకీచాన్ చాలా సందర్భాల్లో ఇండియా వచ్చినప్పుడు చెప్పారు. కానీ సీరియస్ గా ఆయన ముంబైలో ఉండి ప్రయత్నాలు చేసింది లేదు. అయితే కొన్ని ఒకటి రెండు చిత్రాల కోసం జాకీచాన్ బాలీవుడ్ నిర్మాణ సంస్థల భాగస్వామ్యంలో చేసారు. కానీ అవి పెద్దగా ఆడలేదు.

ఆ తర్వాత ఆయన భారతీయ చిత్రాలపై దృష్టి పెట్టలేదు. తాజాగా కరాటే కిడ్ లెజెండ్స్ ప్రచారంలో భాగంగా హిందీ సినిమా ప్రస్తావన తీసుకొచ్చారు. ఈ చిత్రాన్ని పాన్ ఇండియాలో రిలీజ్ చేస్తున్నారు. హిందీ, తెలుగు, తమిళం, ఇంగ్లీష్ లో రిలీజ్ అవుతుంది. జాకీచాన్ అంటే భారత్ లో అన్ని భాషలకు సుపరిచితుడే.

విదేశీ నటుడైనా? గ్రామాల్లోనూ జాకీ చాన్ అంటే ప్రత్యేకమైన గుర్తింపు. అలాంటి నటుడితో శింబు కలవడం అన్నది ఆసక్తికరం. శింబు కెరీర్ విషయంలో సరైన అవకాశాలు ఇప్ప డిప్పుడే అందుకుంటున్నాడు. థగ్ లైఫ్ లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ సినిమా తర్వాత శింబు ఇమేజ్ రెట్టింపు అవుతుంది అనే అంచనాలున్నాయి. ఇంతలోనే జాకీఛాన్ తో సినిమా శింబు సినిమా అనే ప్రచారం పీక్స్ కు చేరుతుంది.

## హీరోలందరి టార్గెట్ 'జూన్'..ఎవరి దమ్మెంత?

సినిమా రిలీజ్ ల విషయంలో సన్నివేశం ఎలా ఉంటుందంటే? అయితే అతి వృష్టి లేకపోతే అనావృష్టి అన్నట్లే కనిపిస్తుంది. రిలీజ్ అయితే అన్ని సినిమాలు ఒకే సారి రిలీజ్ అవుతాయి. లేదంటే రిలీజ్ లు లేక థియేటర్లన్నీ వెలవెలబోతుంటాయి. ఇప్పటివరకూ థియేటర్ వెళ్లి చూద్దామంటే ఒక్క సరైన సినిమా కూడా కనిపించలేదు. రిలీజ్ లు అన్ని కూడా జూన్ లోనే ఉన్నాయి. సినిమా సినిమా కి వారం గ్యాప్ ఉన్నా? నెలంతా సినిమాలు ఉండటం అన్నది చాలా వరకూ నష్టంగానే ఉంటుంది. రిలీజ్ అనంతరం పాజిటివ్ టాక్ తెచ్చుకుంటే జనాలంతా కుదిరిన రోజు సినిమా కు వెళ్లే అవకాశం ఉంటుంది. అదే అన్ని సినిమాలు హిట్ టాక్ తెచ్చుకుంటే? ఆ తర్వాత థియేటర్లు సర్దుబాటు కాక ఇబ్బంది పడాల్సిన పరిస్థితులు తలెత్తుంటాయి. హిట్ టాక్ తెచ్చుకున్న సినిమాలకు కలెక్షన్లు తక్కువగా ఉంటున్నాయి అంటే కారణం పోటీ ఉండటం...థియేటర్లు సవ్యంగా సర్దుబాటు కాకపోవడంతోనే అన్నది తెలిసిందే. తాజాగా రేపు బైరవం, షష్టిపూర్తి సినిమాలు రిలీజ్ అవుతున్నాయి.
.

మహేష్ 'ఖలేజా' కూడా రీరిలీజ్ అవుతుంది. ఈ సినిమాకు టికెట్లు బాగానే బుక్ అవుతున్నాయి. 'థగ్ లైఫ్' జూన్ 5న భారీ అంచనా ల మధ్య రిలీజ్ అవుతుంది. వారం రోజుల్లోనే 12న 'హరిహరవీరమల్లు' రిలీజ్ అవుతుంది.ఇది రిలీజ్ అయిందంటే 'థగ్ లైఫ్' కి థియేటర్లు తగ్గిపోతాయి.క ఆ ప్రభావం 'భైరవం' పై కూడా పడుతుంది. ఈ రెండు సినిమాలకు పాజిటివ్ టాక్ వచ్చినా వీరమల్లు కారణంగా కొన్ని మేజర్ థియేటర్లు కోల్పోవల్సి వస్తుంది.

అటుపై మరో వారంలో జూన్ 20న 'కుభేర' రిలీజ్ అవుతుంది. అప్పుడు పరిస్థితి మరింత జఠిలంగా మారుతుంది. ఈసినిమా కూడా భారీ అంచనాల మధ్య రిలీజ్ అవుతుంది. అప్పుడు వీరమల్లు కూడా లైన్ క్లియర్ చేయాల్సి ఉంటుంది. ఆపైవారం అంటే జూన్ 27న మంచు విష్ణు 'కన్నప్ప' పాన్ ఇండియాలో రిలీజ్ అవుతుంది. ఇలా జూన్ లో వరుసగా రిలీజ్ లు ఉండటంతో? థియేటర్ల సర్దుబాటు ఎలా జరుగుతందని? అన్నది ఆసక్తికరంగా మారింది.



## రెండు క్లైమాక్సులు కన్ఫ్యూజ్ చేయవా?



ఇటీవలే - హౌస్ ఫుల్ - ఫ్రాంచైజీ నుంచి కొత్త సినిమా ట్రైలర్ విడుదలై బంపర్ హిట్టయింది. ఈ ట్రైలర్ సినిమాపై ఉత్కంఠను పెంచింది. ఒక గంటలోపు ఇది 9 లక్షల వీక్షణలను పొందింది. ఇది 163 నిమిషాల రన్‌టైమ్‌తో హౌస్‌ఫుల్ ఫ్రాంచైజీలో సుదీర్ఘ నిడివి ఉన్న చిత్రమని తెలుస్తోంది.

జూన్ 6న సినిమా రిలీజ్ కానుండగా, ఈ సస్పెన్స్ మిస్టరీ, కామెడీ డ్రామా సినిమాకి రెండు క్లైమాక్సులు ఉంటాయని తెలిసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. ఇందులో చివరి వరకూ హంతకుడు ఎవరు? అనేది ఎవరికీ తెలీదట. ఇలాంటి సస్పెన్స్ ఇంతకుమునుపు ఎన్నడూ ప్రేక్షకులు అనుభవించి ఉండరు అని చెబుతున్నారు. ఇందులో అక్షయ్ కుమార్, రితేష్ దేశ్‌ముఖ్ ,అభిషేక్ బచ్చన్ తదితరులు నటిస్తున్నారు. ఈ సినిమాని హౌస్‌ఫుల్ 5 , హౌస్‌ఫుల్ 5... అనే రెండు పేర్లతో రిలీజ్ చేస్తారట. ఈ చిత్రానికి రెండు క్లైమాక్సులు ఉన్న విషయాన్ని సాజిద్ నడియాడ్ వాలా స్వయంగా రివీల్ చేయడం ఆసక్తిని పెంచింది. ఒక రకంగా రెండు క్లైమాక్సులు అనే కాన్సెప్ట్ నిజంగా ఆశ్చర్యం కలిగించేది. మిస్టరీ థ్రిల్లర్ హాలీవుడ్ రేంజులో ప్రేక్షకుల్ని కుర్చీ అంచుకు కట్టిపడేస్తుందని చెబుతున్నారు. అయితే రెండు క్లైమాక్సులు దేనికి? అంటే...

కచ్చితంగా దక్షిణాది ప్రేక్షకుల్ని దృష్టిలో ఉంచుకుని క్లైమాక్స్ కి రెండో ఆప్షన్ ఇచ్చారా? అన్న చర్చా సాగుతోంది. ప్రేక్షకుల అభిరుచి మేరకే మేకర్స్ తెలివిగా ఈ నిర్ణయం తీసుకుని ఉండొచ్చు. మరో ఐదారు రోజులు ఆగితే దీనిపై థియేటర్లలోనే ఆడియెన్ కి క్లారిటీ వచ్చేస్తుంది. వెయిట్ అండ్ సీ..

## అందాల రష్మిక.. చీర ఎవరిచ్చారు? పిక్స్ ఎవరు తీశారు?



హీరోయిన్ రష్మిక మందన్న ఎప్పటికప్పుడు కొత్త కొత్త పిక్స్ షేర్ చేస్తున్న విషయం తెలిసిందే. రకరకాల ఔట్ ఫిట్స్ లో ఫోటోలు దిగి సందడి చేస్తుంటారు. అటు ట్రెడిషనల్.. ఇటు మోడ్రన్ గా అలరిస్తుంటారు. రీసెంట్ గా ఆనంద్ దేవరకొండ సినిమా లాంచ్ ఈవెంట్ కు పసుపు, ఎరుపు, ఆరెంజ్ కలర్స్ ఉన్న చీరలో అటెండ్ అయ్యారు. ఆ తర్వాత అదే చీరతో దిగిన పిక్స్ ను షేర్ చేశారు రష్మిక. రకరకాల పోజులు ఇచ్చారు. అదే సమయంలో ఆమె ఇచ్చిన క్యాప్షన్ హాట్ టాపిక్ గా మారింది. "ఈ పిక్స్ లో నాకు ఇచ్చినవి, విలువైనవి అన్నీ ఉన్నాయి. ఇష్టమైన 3 రంగుల చీర, అది ఇచ్చిన స్పెషల్ లేడీ, ఫోటో తీసిన వ్యక్తి, ఇష్టమైన ప్లేస్ అన్నీ ఉన్నాయి" అని క్యాప్షన్ ఇచ్చారు.

దీంతో ఇంకేముంది.. రష్మిక పిక్స్ తో మరోసారి ఆమె లవ్ మ్యాటర్ పై చర్చ ఊపందుకుంది. ఎందుకంటే విజయ్ దేవరకొండతో ఆమె ప్రేమలో ఉన్నారని ఎప్పటి నుంచో ప్రచారం జరుగుతోంది. కానీ ఇప్పటి వరకు ఇద్దరిలో ఎవరూ దానికి



అంగీకరించలేదు. ఫ్రెండ్స్ అనే చెబుతుంటారు. అయినా అంతా లవర్స్ అని ఫిక్సయ్యారు. అందుకు అనేక కారణాలు ఉన్నాయి. అదే సమయంలో రీసెంట్ గా రష్మిక.. సోఫాపై కూర్చుని పిక్స్ దిగారు. అదే ప్లేస్ లో ఇప్పటికే విజయ్, రష్మిక, దర్శకుడు పరశురామ్ దిగిన పాత పిక్ వైరల్ గా మారింది. దీంతో రష్మిక.. విజయ్ ఇంట్లోనే పిక్స్ తీసుకున్నారని క్లియర్ గా తెలుస్తోంది.

అంతే కాదు ఆయనే తీసి ఉంటారని నెటిజన్లు చెబుతున్నారు. ఆ చీర కూడా విజయ్ మదర్ ఇచ్చి ఉంటారని అనుమాన పడుతున్నారు. వారిద్దరూ ప్రేమలో ఉండటం నిజమేనని అంటున్నారు. ఇంకెప్పుడూ చెబుతారని క్వశ్చన్ చేస్తున్నారు. ఇప్పటికే లేటైంది.. చెప్పండి అని అడుగుతున్నారు. మొత్తానికి రష్మిక పోస్ట్ చేసిన పిక్స్ అండ్ క్యాప్షన్ మరోసారి లవ్ కహానీ కోసం మాట్లాడేలా చేశాయని చెప్పాలి. కాగా, విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న.. ఫస్ట్ టైమ్ గీతా గోవిందం మూవీలో నటించారు. అప్పట్లో ఆ సినిమా సూపర్ హిట్ గా నిలిచింది. వారిద్దరి మధ్య కెమిస్ట్రీ వర్కౌట్ అయింది. ఆ తర్వాత డియర్ కామ్రేడ్ మూవీ కోసం మరోసారి జతకట్టారు. అలా వారి కాంబినేషన్ కు స్పెషల్ ఫ్యాన్ బేస్ ఉంది. వారంతా రీల్ కపుల్.. రియల్ కపుల్ గా మారాలని కోరుకుంటున్నారు. మరేం జరుగుతుందో వేచి చూడాలి.



Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt) APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur. ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710